విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు..

PEN SATTA Telugu Daily

సంపుటి : 3 సంచిక : 345 ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ గురువారం 7 మే 2026 పేజీలు : 08 వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool






### నూతన ప్రభుత్వ ఏర్పాటుకు

## మార్గం సుగుమం

- సీఎం పదవికి హిమంత బిశ్వశర్మ రాజీనామా
- సీఎం పదవికి రాజీనామా చేసిన అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ
- గవర్నర్‌కు సమర్పించిన రాజీనామా లేఖ

## ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా

# రూపాంతరం



- రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు
- 39 వేల ఉద్యోగాలు
- ఎస్ఐపీబీ కీలక నిర్ణయాలివే
- సీఎం అధ్యక్షతన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు సమావేశం
- రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు 17వ ఎస్ఐపీబీ ఆమోదం

**అమరావతి**

రాష్ట్రాన్ని పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో భారీ అడుగు పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 17వ ఎస్ఐపీబీ సమావేశంలో రూ.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఆమోదం తెలపగా, వీటి ద్వారా దాదాపు 39 వేల మందికి ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి. విశాఖలో రిలయన్స్ డేటా సెంటర్‌కు గ్రీన్ సిగ్నల్‌తో పాటు శక్తి, పరిశ్రమలు, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో విస్తృత ప్రాజెక్టులు ముందుకు వచ్చాయి. అనుమతుల నుంచి ప్రారంభోత్సవం వరకు ప్రతి దశలో వేగం, పారదర్శకతతో ఏపీకి ప్రత్యేక బ్రాండ్ తీసుకురావాలని - మిగతా3లో




## టెన్నల్‌లోనే మంత్రి

## ఏకంగా 20 గంటలు..

### వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ**

సాగునీటి వనరులను సద్వినియోగం చేసుకుని ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కషి చేస్తోందని జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల పర్యవేక్షణ నిమిత్తం మంగళవారం మధ్యాహ్నం వచ్చిన ఆయన బుధవారం మధ్యాహ్నం వరకు ఇక్కడే ఉండి పోయారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలవరం తో సహా రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులు ప్రోగ్రెస్ గురించి వివరించారు. పనులు ఇంత సంక్లిష్టమైపోయి నరకయాతన చవి చూడటానికి ఐదేళ్ల జగన్ అరాచక పాలనే కారణమని ఆయన పేర్కొన్నారు. ఇందుకు వెలిగొండ పెద్ద ఉదాహరణ అని అన్నారు. 3000 కోట్ల రూపాయల పనులు మిగిలి ఉండగా జాతికి అంకితం చేసిన ద్రోహి జగన్ గా ఆయన పేర్కొన్నారు. అయినా ఆయనలో కించిత్తు మార్పు - మిగతా3లో



### పంజాబ్‌లో

## హై అలర్ట్

- రెండు గంటల్లో 2చోట్ల పేలుళ్లు.. రంగంలోకి ఎన్ఐఏ
- పేలుడులో ఏదైనా కుట్రకోణం ఉందా అనే దానిపైనా దర్యాప్తు
- ఘటనా స్థలికి చేరుకుని ఆధారాలు సేకరించిన జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు

## భారత్- వియత్నాం ద్వైపాక్షిక వాణిజ్యం

- 25బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం
- భారత్ అనుసరిస్తున్న 'యాక్ట్ ఈస్ట్' విధానంలో వియత్నాం కీలక దేశం
- యుపిఐ వ్యవస్థను వియత్నాం ఫాస్ట్ పేమెంట్ సిస్టమ్‌తో త్వరలో అనుసంధానం
- రెండు దేశాల మధ్య విమాన అనుసంధానం నిరంతరం పెరుగుతుండటం చాలా సంతోషంగా ఉంది.



### 2028 నాటికి 80% ఏసీల

## ఉత్పత్తి ఏపీలోనే

'క్యారియర్' పెట్టుబడులు.. సీఎంపై నమ్మకానికి నిదర్శనం

భూమిపూజ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్




క్యారియర్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడం ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌పై ఉన్న నమ్మకానికి నిదర్శనమని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రస్తుతం డేటా సెంటర్ల ఏర్పాటు పెరుగుతోందని.. ఇందులో ఏపీ ముందు వరుసలో ఉందన్నారు. డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడమే కాకుండా వాటిని నడిపించే వ్యవస్థలను నిర్మించాలన్నదే తమ లక్ష్యమన్నారు. డేటాసెంటర్లకు అడ్వాన్స్‌డ్ కూలింగ్ సిస్టమ్స్, హై ఎఫీషియన్సీ చిల్లర్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, కంట్రోల్ సిస్టమ్స్ వంటివి అవసరమన్నారు. డేటా సెంటర్లకు కూలింగ్ యూనిట్ల సరఫరాలో క్యారియర్ ముఖ్యభూమిక పోషిస్తుందన్నారు. 2027 నాటికి దేశంలో ఉత్పత్తి అయ్యే ఏసీల్లో 60 శాతం, 2028 నాటికి 80 శాతం ఏపీలోనే తయారవుతాయని తెలిపారు. భవిష్యత్తులో ఇది 100 శాతం అయ్యేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని శ్రీసిటీలో బుధవారం అమెరికా దిగ్గజ సంస్థ క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ యూనిట్ భూమిపూజ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సంస్థ రూ.1,000 కోట్లు పెట్టుబడి పెట్టి 3 వేల మందికి ఉపాధి కల్పించనుంది. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ '2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్

- మిగతా2లో



## ఆసక్తికరంగా తమిళ రాజకీయాలు

- గవర్నర్‌ను కలిసిన విజయ్
- మద్దతు ఇవ్వమంటున్న లెఫ్ట్ పార్టీలు
- లోక్‌భవన్‌కు చేరుకున్న టీవీకే అధినేత విజయ్
- గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను కలిసిన విజయ్
- ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరిన విజయ్

### వైద్యులకు

# ఉద్వాసన

- విధులకు డుమ్మా..
- 51 మంది వైద్యులకు ఉద్వాసన
- త్వరలో మరో ముగ్గురు ప్రొఫెసర్లపై వేటు
- మరో 33 మంది వైద్యులకు ఛార్జిమెమోల జారీ
- బాధ్యతారాహిత్యాన్ని ఉపేక్షించమని మంత్రి సత్యకుమార్ వెల్లడి




**అమరావతి**

అనధికారికంగా విధులకు దూరంగా ఉన్న డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) పరిధిలోని 51 మంది వైద్యులను విధుల నుంచి ప్రభుత్వం వారిని శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగించింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. వీరిలో ఎనిమిది మంది అసోసియేట్ ప్రొఫెసర్లు , 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారని తెలిపారు. ఆరేళ్ల నుంచి - మిగతా2లో

## లోక్‌సభలో ప్రతి 6వ బీజేపీ ఎంపీ ఓట్ల చోరీ ద్వారానే గెలిచారు

- నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే లోక్‌సభలో బీజేపీ 140 స్థానాలు కూడా గెలుచుకోలేదని రాహుల్ గాంధీ జోస్యం
- ఓటర్ల జాబితాలను, ఎన్నికల ప్రక్రియను వక్రీకరించడానికి వారు తమ జేబులో పెట్టుకున్న సంస్థలు 'రిమోట్ కంట్రోల్'తో నడుస్తున్నాయి



# ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 25 ప్రాజెక్టులకు సంబంధించిన భారీ పెట్టుబడులకు కీలక నిర్ణయాలు తీసుకుంది. విశాఖలో రిలయన్స్ సంస్థ రూ.1,08,010 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్?ను, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను కూడా రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును, తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది.

### వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్

ప్రతిపాదనలు ఒప్పందాలుగా, ఒప్పందాలు నేలమీద పెట్టుబడులుగా మారాల్సిందేనని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అనుమతుల జారీ విషయంలో ఒక్కరోజు కూడా ఆలస్యం ఉండకూడదని, పరిశ్రమలు త్వరితగతిన స్థాపన దశకు చేరుకునేలా సమన్వయం అవసరమని స్పష్టం చేశారు. ఎంఎస్ఎంఈలకు సమాన ప్రాధాన్యం ఇవ్వడం, "వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్" లక్ష్యాన్ని సాధించడంలో వాటి పాత్ర కీలకమని వివరించారు. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు, గ్యాస్ పైప్‌లైన్ వంటి మౌలిక వసతుల విస్తరణపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు.

రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ విశాఖలో డేటాసెంటర్ ఏర్పాటు రూ.1,08,010 కోట్ల పెట్టుబడి, 1000 మందికి ఉద్యోగాలు

రిలయన్స్ ఇండస్ట్రీస్ - శ్రీసత్యసాయి జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు రూ.51,300 కోట్ల పెట్టుబడులు, 20 వేల మందికి ఉద్యోగాలు

అదాని హైడ్రో ఎనర్జీ ఎలెవెన్ కడప జిల్లాలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ రూ. 12,297 కోట్ల పెట్టుబడులు, 3375 మందికి ఉద్యోగాలు

రాయల్ ఎన్ ఫీల్డ్, తిరుపతి జిల్లా, రూ.2508 కోట్ల పెట్టుబడులు, 3 వేల మందికి ఉద్యోగాలు

ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం

రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వచ్చిన ప్రతీ ప్రతిపాదనా ఒప్పందంగా మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కుదుర్చుకున్న ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం చెందాలన్నారు. ఒక పెట్టుబడి, పరిశ్రమ రాష్ట్రానికి వచ్చే విషయంలో అనుమతుల నుంచి శంకుస్థాపన, ప్రారంభోత్సవం వరకు నిర్దేశిత గడువులోగా జరిగేలా చూడాలన్నారు. ఒప్పందం చేసుకున్న కంపెనీల శంకుస్థాపన నుంచి ఉత్పత్తి వరకూ నిర్దిష్టమైన కాలపరిమితిలో జరిగేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.

నంద్యాలలో క్లీన్ రెన్యూబుల్ ఎనర్జీ హైబ్రిడ్ త్రీ రూ.155 కోట్లతో 40 ఉద్యోగాలు, అనంతపురంలో క్లీన్ ఎనర్జీ హైబ్రిడ్ ట్వెల్వ్, థర్టీన్ సంస్థలు చెరో రూ.779 కోట్లతో 125 ఉద్యోగాలు కల్పించనున్నాయి. కడపలో అదానీ హైడ్రో ఎనర్జీ ఎలెవన్ రూ.12,297 కోట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌తో 3375 మందికి ఉపాధి, తిరుపతిలో యమాన్కో గ్రీన్ హైడ్రోజన్ రూ.9398 కోట్లతో 5820 ఉద్యోగాలు అందిస్తుంది.

విజయనగరంలో అమృత శ్రీ బయో సీఎన్‌జీ రూ.89 కోట్లతో 402 ఉద్యోగాలు, నెల్లూరులో బాలాజీ బయోఎనర్జీ రూ.59 కోట్లతో 335 ఉద్యోగాలు, ఏలూరులో హెచ్‌పీసీఎల్ గ్రీన్ ఎనర్జీ రూ.100 కోట్లతో 150 ఉద్యోగాలు, తిరుపతిలో ఎనర్జియా బయోఫ్యూయల్స్ రూ.59 కోట్లతో 335 ఉద్యోగాలు, తూర్పుగోదావరిలో విభా బయోఫ్యూయల్స్ రూ.67 కోట్లతో 110 ఉద్యోగాలు, ఎన్టీఆర్ జిల్లాలో ఐఓసీ జీపీఎస్ రూ.120 కోట్లతో 200 ఉద్యోగాలు, పలనాడులో డెల్టా బయోగ్యాస్ రూ.100 కోట్లతో 750 ఉద్యోగాలు కల్పించనున్నాయి.

క్లీన్ రెన్యూబుల్ ఎనర్జీ హైబ్రీడ్ త్రీ లిమిటెడ్, నంద్యాలలో రూ.155 కోట్ల పెట్టుబడులు, 40 మందికి ఉద్యోగాలు

క్లీన్ ఎనర్జీ హైబ్రీడ్ ట్వెల్వ్ లిమిటెడ్ అనంతపురం జిల్లా రూ.779 కోట్ల పెట్టుబడులు, 125 మందికి ఉద్యోగాలు

క్లీన్ ఎనర్జీ హైబ్రీడ్ థర్టీన్ లిమిటెడ్ అనంతపురం జిల్లా రూ.779 కోట్ల పెట్టుబడులు 125 మందికి ఉద్యోగాలు

యమాన్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తిరుపతి జిల్లాలో గ్రీన్ హైడ్రోజన్ రూ.9398 కోట్ల పెట్టుబడులు, 5820 మందికి ఉద్యోగాలు

అమృత శ్రీ బయో సీఎన్జీ లిమిటెడ్ విజయనగరం రూ.89 కోట్ల పెట్టుబడులు, 402 మందికి ఉద్యోగాలు

బాలాజీ బయోఎనర్జీ ఆర్గానిక్స్, నెల్లూరు జిల్లా రూ.59 కోట్ల పెట్టుబడులు, 335 మందికి ఉద్యోగాలు

హెచ్ పీసీఎల్ రెన్యూబుల్ గ్రీన్ ఎనర్జీ, ఏలూరు జిల్లా రూ.100 కోట్ల పెట్టుబడులు, 150 మందికి ఉద్యోగాలు

ఎనర్జియా బయో ఫ్యూయల్స్ తిరుపతి జిల్లాలో సీబీజీ ప్లాంట్ రూ.59 కోట్ల పెట్టుబడులు, 335 మందికి ఉద్యోగాలు

విభా బయో ఫ్యూయల్స్ తూర్పుగోదావరి జిల్లా రూ.67 కోట్ల పెట్టుబడులు, 110 మందికి ఉద్యోగాలు

ఐఓసీ జీపీఎస్ రెన్యువబుల్స్ ఎన్టీఆర్ జిల్లాలో సీబీజీ ప్లాంట్ రూ.120 కోట్లు పెట్టుబడులు, 200 మందికి ఉద్యోగాలు

డెల్టా బయోగ్యాస్ పలనాడు జిల్లా రూ.100 కోట్లు పెట్టుబడులు, 750 మందికి ఉద్యోగాలు

క్యారియర్ ఎయిర్ కండిషనింగ్, తిరుపతి జిల్లాలో బల్క్ చిల్లర్స్ తయారీ రూ.863 కోట్ల పెట్టుబడులు, 721 మందికి ఉద్యోగాలు

ఎన్ఎస్టీఎల్ డీఆర్డీఓ, అమరావతి క్వాంటం వ్యాలీ రూ.22.5 కోట్ల పెట్టుబడి, 20 మందికి ఉద్యోగాలు

అనుమతుల విషయంలో ఎక్కడా జాప్యం జరగకూడదు : ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన అనుమతుల విషయంలో ఒక్క రోజు కూడా జాప్యం జరగకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అనుమతుల జారీ విషయంలో ఏపీ బ్రాండ్ సృష్టించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పెట్టుబడులను ఆకర్షించాలంటే ఇతరుల కంటే మనం ఎలా భిన్నమో ఏపీలో అనుమతులు ఎంత సులభతరమన్నది చాటి చెప్పాలని దిశానిర్దేశం చేశారు. ఏపీలో ప్రాజెక్టులు రావాలన్న తపన ఉన్న అధికారులను అనుమతులు ఇచ్చే స్థానాల్లో నియమించాలని సూచించారు. ఐటీ, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లోనూ కీలక పెట్టుబడులకు ఆమోదం లభించింది. తిరుపతిలో క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ రూ.863 కోట్లతో 721 ఉద్యోగాలు, అమరావతిలో ఎన్ఎస్టీఎల్ క్వాంటం వ్యాలీ రూ.22.5 కోట్లతో 20 ఉద్యోగాలు కల్పించనున్నాయి. అనంతపురం, అన్నమయ్య జిల్లాల్లో స్నేహ ఫార్మ్స్ రూ.277.94 కోట్లతో 435 ఉద్యోగాలు, కర్నూలులో గ్రైడోన్ ఎనర్జీ రూ.3149 కోట్లతో 320 ఉద్యోగాలు, శ్రీసిటీలో అపోలో టైర్స్ రూ.6100 కోట్లతో 1000 ఉద్యోగాలు, నెల్లూరులో ఇఫ్కో సెజ్‌లో ఇంటర్నేషనల్ ఫ్లేవర్స్ అండ్ ఫ్రాగ్రెన్సెస్ రూ.3153 కోట్లతో 172 ఉద్యోగాలు, తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ రూ.2508 కోట్లతో 3 వేల ఉద్యోగాలు సృష్టించనున్నాయి.

పల్నాడులో చెట్టినాడ్ సిమెంట్స్ రూ.1340 కోట్లతో 360 ఉద్యోగాలు, కాకినాడలో ఏఏకె సౌత్ ఈస్ట్ ఇండియా రూ.171.52 కోట్లతో 102 ఉద్యోగాలు, గుంటూరులో ఐటీసీ రూ.51.65 కోట్లతో 50 ఉద్యోగాలు, తిరుపతిలో హ్యాంగ్యో ఐస్‌క్రీమ్స్ రూ.74.49 కోట్లతో 110 ఉద్యోగాలు కల్పించనున్నాయి. ఈ సమగ్ర పెట్టుబడులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు తీసుకురానున్నాయి.

స్నేహ ఫార్మ్స్ లిమిటెడ్ అనంతపురం, అన్నమయ్య జిల్లాలు, రూ,277.94 కోట్ల పెట్టుబడులు, 435 మందికి ఉద్యోగాలు

గ్రైడోన్ ఎనర్జీ లిమిటెడ్, కర్నూలు జిల్లా, రూ.3149 కోట్ల పెట్టుబడులు, 320 ఉద్యోగాలు

అపోలో టైర్స్, తిరుపతి జిల్లా, శ్రీసిటీ రూ,6100 కోట్లు పెట్టుబడులు, 1000 మందికి ఉద్యోగాలు

ఇంటర్నేషనల్ ఫ్లేవర్స్, ఫ్రాగ్రెన్సెస్ ఇఫ్కో సెజ్ నెల్లూరు, రూ.3153 కోట్ల పెట్టుబడులు, 172 మందికి ఉద్యోగాలు

చెట్టినాడ్ సిమెంట్స్. పల్నాడు జిల్లా, రూ.1340 కోట్లు పెట్టుబడులు, 360 మందికి ఉద్యోగాలు

ఏఏకె సౌత్ ఈస్ట్ ఇండియా కాకినాడ జిల్లా, రూ.171.52 కోట్ల పెట్టుబడులు, 102 మందికి ఉద్యోగాలు

ఐటీసీ లిమిటెడ్, గుంటూరు జిల్లా రూ.51.65 కోట్ల పెట్టుబడులు, 50 మందికి ఉద్యోగాలు

హ్యాంగ్యో ఐస్ క్రీమ్స్ తిరుపతి జిల్లా రూ.74.49 కోట్ల పెట్టుబడులు, 110 మందికి ఉద్యోగాలు

ఎంఎస్ఎంఈలకు అంతే ప్రాధాన్యం : పెట్టుబడుల విషయంలో భారీ పరిశ్రమలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామో, ఎంఎస్ఎంఈలకు అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ విషయంలో ఎంఎస్ఎంఈలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అన్ని పారిశ్రామిక ప్రాంతాలకు గ్యాస్ పైప్ లైన్ అందుబాటులో ఉండేలా మౌలిక సదుపాయాలు కల్పించాలని చంద్రబాబు సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్? రంగంలో రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని పెట్టుబడులు గ్రౌండ్ అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యాన, వాణిజ్య పంట ఉత్పత్తులకు విలువ జోడింపు జరగాలన్నారు. ఆయిల్ పాం, మామిడి, కొబ్బరి, కోకో సహా పలు పంటలకు వ్యాల్యూ అడిషన్ ఇస్తే రైతులకు ఎంతో మంచి జరుగుతుందని సీఎం చంద్రబాబు వివరించారు. ఈ సమావేశంలో సీఎస్ సాయిప్రసాద్, మంత్రులు టీజీ భరత్, అచ్చెన్నాయుడు, సుభాష్, వివిధ శాఖల అధికారులు, వర్చువల్‌గా మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.

# 2028 నాటికి 80% ఏసీల ఉత్పత్తి ఏపీలోనే

-మొదటిపేజీ తరువాయి

డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు. అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉన్న ముఖ్యమంత్రి, ఆయన వెనుక కసితో పనిచేసే బృందం ఉంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, డబుల్ ఇంజిన్ బుల్లెట్ రైలు సర్కార్ ఏపీలో ఉన్నందునే పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నారు. ఒక్క జూమ్ కాల్‌తో ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంటు రాష్ట్రానికి వచ్చింది. పారిశ్రామికవేత్తలకు ఏ అవసరం వచ్చినా వాట్సప్ మెసేజ్ దూరంలో అందుబాటులో ఉంటాం' అని మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు.

**నెలాఖరుకు ఏఐ ఆధారిత నైపుణ్యం ప్రాజెక్టు ప్రారంభం**

'ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. యువతకు నైపుణ్యం, ఉపాధి కల్పన కోసం నైపుణ్యం పోర్టల్‌ను తీసుకొస్తున్నాం. ఏఐ ఆధారిత ఈ ప్రాజెక్టును నెలాఖరుకు ప్రారంభిస్తాం. విశాఖ ఏఐ గ్లోబల్ హబ్‌గా తయారవుతుంది. క్యారియర్ సంస్థ శ్రీసిటీలో పరిశోధనా కేంద్రాన్నీ ఏర్పాటు చేయాలి. నేను తొలిసారి ఇంట్లో వినియోగించింది క్యారియర్ ఏసీనే. చంద్రబాబు తన కార్యాలయంలో ఏసీ 17 డిగ్రీలు ఉండేలా చూసుకుంటారు. అన్ని డిగ్రీల శీతల స్థితి ఉండే ఆవిష్కరణ చేసింది క్యారియర్ సంస్థనే. శ్రీసిటీ సెజ్ మాత్రమే కాదు.. గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్. 8,500 ఎకరాల్లో 31 దేశాలకు చెందిన 250కి పైగా కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్‌కు శ్రీసిటీ ఉత్తమ నమూనాగా నిలుస్తోంది' అని లోకేశ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ ఛైర్మన్, సీఈఓ డేవిడ్ ఎల్.గిట్లిన్, ఆ సంస్థ క్లైమెట్ సొల్యూషన్స్ ఏసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా ప్రెసిడెంట్ మైకేల్ ఎల్.గియర్జెస్, క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ (క్యారియర్ ఎండీ) ఎండీ సుందరేశన్ నారాయణన్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, శ్రీసిటీ ఎండీ రవి సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు. క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ ఎండీ సుందరేశన్ నారాయణన్.. కొంతసేపు తెలుగులో ప్రసంగించి ఆకట్టుకున్నారు. ఏడాదిలోనే క్యారియర్ సంస్థ ఉత్పత్తి ప్రారంభిస్తుందని పేర్కొన్నారు.

# విశాఖలో ఎమ్మెల్యే వర్సెస్ కార్పొరేటర్..!

విశాఖపట్నంలోని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి సెంట్రల్ పార్క్ (పాత సెంట్రల్ జైలు రోడ్డు) వద్ద సుమారు ఆరు కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయ తలపెట్టిన ఫుడ్ కోర్టు నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ ప్రాజెక్టుపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం, ప్రస్తుతానికి పనులన్నింటినీ నిలిపివేస్తూ స్టేటస్ కో విధిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొద్దిరోజుల క్రితమే ఈ ఫుడ్ కోర్టు నిర్మాణానికి విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అట్టహాసంగా శంకుస్థాపన చేశారు.అయితే, గ్రీనరీ మరియు బహిరంగ ప్రదేశాల కోసం ఉద్దేశించిన సెంట్రల్ పార్క్ స్థలంలో వాణిజ్య పరమైన ఫుడ్ కోర్టును నిర్మించడం నిబంధనలకు విరుద్ధమని జనసేన సీనియర్ నేత, కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ హైకోర్టును ఆశ్రయించారు. పర్యావరణ నిబంధనలను పక్కనబెట్టి, పార్కును వాణిజ్య కేంద్రంగా మార్చడం వల్ల నగరంలోని ఊపిరితిత్తుల్లాంటి పార్కులు దెబ్బతింటాయని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసును విచారించిన జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం స్టేటస్ కో విధిస్తూ ఆదేశాలిచ్చింది.వేసవి సెలవుల అనంతరం కోర్టు తిరిగి తెరిచి, విచారణ జరిగే వరకు ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టవద్దని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో తమ వివరణ ఇవ్వాలని జీవీఎంసీ , వీఎంఆర్డీఏ , జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖలకు నోటీసులు జారీ చేసింది. ఈ పరిణామం ఇప్పుడు విశాఖ జనసేనలో అంతర్గత విభేదాలను రోడ్డుపైకి తెచ్చింది. ఒకవైపు జనసేనఎమ్మెల్యే వంశీకృష్ణ ఈ ప్రాజెక్టును తన ప్రతిష్టాత్మక విజయంగా చెప్పుకుంటుండగా, అదే పార్టీకి చెందిన కార్పొరేటర్ మూర్తి యాదవ్ కోర్టుకు వెళ్లి దాన్ని అడ్డుకోవడం రాజకీయంగా కలకలం రేపుతోంది.నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని మూర్తి యాదవ్ వర్గం ఆరోపిస్తుంటే.. అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వంశీకృష్ణ మద్దతుదారులు విమర్శిస్తున్నారు. గతంలో ఇదే ప్రాంతంలో ఉన్న నైట్ ఫుడ్ కోర్టును తొలగించి, పాత వెండర్లను కాదని కొత్త వారికి షాపులు కేటాయిస్తున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్న తరుణంలో ఈ స్టే రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## వైద్యులకు ఉద్వాసన

-మొదటిపేజీ తరువాయి

విధులకు దూరంగా ఉన్న వారు కూడా వీరిలో ఉన్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్(కాండక్ట్) రూల్స్ (అతిక్రమణ)--3 --1964 అనుసరించి వైద్యులను విధుల నుంచి తప్పించినట్లు పేర్కొన్నారు. ఏడాదికి మించి విధులకు దూరంగా ఉన్న వారిని రాజీనామా చేసినట్లుగా భావించి చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని తెలిపారు. అయినా.. సంజాయిషీ నోటీసులను జారీ చేసి తగిన సమయం ఇచ్చామని చెప్పారు. అయినప్పటికీ స్పందన లేనందున 51 మంది వైద్యులను విధులు నుంచి తప్పించినట్లు మంత్రి శ్రీ సత్యకుమార్ వివరించారు. విధుల నిర్వహణలో అలక్ష్యంగా వ్యవహరించే వారిని, అనధికారికంగా విధులకు దూరంగా ఉండే వారి విషయంలో కఠిన చర్యలు తప్పవని మంత్రి సత్యకుమార్ హెచ్చరించారు. విధుల్లో బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టంచేశారు. బోధనాసుపత్రుల్లో రెగ్యులర్ విధానంలో ప్రభుత్వ నోటిఫికేషన్లు అనుసరించి, విధుల్లో చేరిన వారు అనధికారికంగా డ్యూటీలకు గైర్హాజరవుతున్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి వారు ఎక్కువగా ఉన్నారు. సొంత వ్యాపకాలతో అనధికారికంగా వీరు విధులకు దూరంగా ఉంటున్నందున ఈ ప్రభావం రోగులకు అందే వైద్య సేవలపై తీవ్రంగా కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో మంత్రి సత్యకుమార్ జారీచేసిన ఆదేశాలు అనుసరించి, డీఎంఈ అధికారులు అనధికారికంగా విధులకు దూరంగా ఉన్న వారి వివరాలను సదరు ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి తెప్పించి, జాబితాను సిద్ధం చేశారు. వీరిని అధికారకంగా విధుల నుంచి తప్పించేందుకు అవసరమైన నియమ నిబంధనలను అధికారులు అనుసరించారు. అసోసియేట్ ప్రొఫెసర్లలో 8 మంది ఉండగా ఆంధ్ర వైద్య కళాశాలకు చెందిన ఒకరు 2020 ఫిబ్రవరి 7 నుంచి విధులకు దూరంగా ఉన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్లు 41 మంది ఉండగా ఒకరు 2022 ఆగస్టు 22వ తేదీ నుంచి విధులకు హాజరుకావడం లేదు. కడప, అనంతపురం, ఒంగోలు, తిరుపతి, విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, నెల్లూరు, మార్కాపురం కళాశాలలకు చెందిన వారు వీరిలో ఎక్కువగా ఉన్నారు. ట్యూటర్లలో ఇద్దరు ఉన్నారు. ఒకరైతే ఏడేళ్ల నుంచి విధులకు దూరంగా ఉన్నారు. ప్రొఫెసర్ల కేటగిరిలో ముగ్గురు దీర్ఘకాలం నుంచి విధులకు దూరంగా ఉన్నారు. వీరి విషయంలోనూ కఠిన చర్యలు త్వరలో ఉండబోతున్నాయి. ఐదుగురు ప్రొఫెసర్లు దీర్ఘ కాలౌ నుంచి విధులకు దూరంగా ఉండగా అధికారుల నోటీసుల జారీ అనంతరం ఇద్దరు విధుల్లో చేరారు ఏడాదికి మించకుండా విధులకు దూరంగా ఉన్న వారు 11 మంది ఉన్నారు. వీరికి డీఎంఈ అధికారులు ఛార్జిమెమోలు జారీచేయగా విధుల్లో చేరారు. మిగిలిన 33 మంది ఇంకా విధుల్లో చేరలేదు. వీరిలో అసోసియేట్ ప్రొఫెసర్లు ఇద్దరు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 31 మంది చొప్పున ఉన్నారు. నిర్ణీత గడువు (ఏడాది) దాటితే ఉద్వాసన వంటి చర్యలు ఉంటాయి. మరోవైపు జీరో వేకెన్సీ పాలసీ కింద నియామకాలను ప్రభుత్వం వెనువెంటనే చేపడుతో ది.

## టెన్నల్‌లోనే మంత్రి ఏకంగా 20 గంటలు..



-మొదటిపేజీ తరువాయి

రాకపోగా, రఫా రఫా నరుకుతాం, రక్తం చిందిస్తాం, అంటూ బరితెగించి బాహాటంగానే చెబుతున్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే వారు కావాలా? రక్తాన్ని పారించే వాళ్ళు కావాలో ప్రజలు ఆలోచించాలని నిమ్మల ఆవేదన చెందారు. దాదాపు 20గంటలు వెలిగొండ టన్నెల్స్ లోనే ఉండి లైనింగ్, బెంచింగ్, పనులు పరిశీలించిన మంత్రి ఆ పనుల సంక్లిష్టతను, నాటి జగన్ ప్రభుత్వం నిర్వాకాన్ని చూసి చలించి పోయారు. ఈ నేపథ్యంలోనే వారందరితోపాటు మీడియాతో కూడా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మరోసారి చెప్పారు. వెలిగొండ పూర్తి చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనే ధడ సంకల్పంతో చంద్రబాబు ఉన్నారని మంత్రి చెప్పారు. ఈ కారణంగానే వారం, వారం వెలిగొండ ప్రాజెక్టు పనులపై చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. తాను పగలు, రాత్రి, టన్నెల్స్ లోనే ఉండి, 5 గ్యాంట్రీల పనితీరును పరిశీలించానని చెప్పారు. మ్యాన్ పవర్, వెహికల్ మూమెంట్ కోఆర్డినేషన్, కార్మికులు, ఏజెన్సీ ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని వారికి సూచించినట్లు వివరించారు. క్లిష్టమైన టన్నెల్స్ లో రాత్రింబవళ్ళూ పనిచేస్తున్న కార్మికులు, అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులకు భరోసా కల్పించడానికి, ఉత్తేజాన్ని, విశ్వాశాన్ని పెంచడానికి టన్నెల్స్ లో గడిపానని అన్నారు.

ప్రాజెక్టు అవశ్యకతను కార్మికులు, అధికారులకు తెలియజేయడానికే రాత్రి, పగలు టన్నెల్స్ లో ఉండి పనులను పరిశీలించానని చెప్పారు.

## ఏపీలో మూడో ఫ్రంట్ సాధ్యమేనా

**నెల్లూరు :** ఏపీలో కొత్త పార్టీ రాబోతోందా. అది కూడా ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సీనియర్ పోలీస్ అధికారి పీవీ సునీల్ కుమార్ నాయకత్వంలో వస్తోందా. అసలు ఏపీ రాజకీయాల్లో కొత్త పార్టీ ఏర్పాటు చేయాల్సిన అనివార్యత ఉందా. అందుకు రాజకీయ వాతావరణం కలసి వస్తుందా ఇవన్నీ ప్రశ్నలు. వీటికి జవాబు పీవీ సునీల్ కుమార్ ఇంటర్వ్యూలో పూర్తి క్లారిటీతో ఇచ్చారు. ఏపీలో తాను కొత్త పార్టీ చేస్తానా లేదా అన్నది భవిష్యత్తు నిర్ణయిస్తుంది అని ఆయన చెప్పడం విశేషం. తాను రాజకీయ పార్టీ ఏర్పాటు చేయను అని ఆయన ఎక్కడా చెప్పలేదు. అదే సమయంలో రాజకీయ పార్టీ ఏర్పాటు అవసరం ఉందనే అంటున్నారు. దళితుల హితం తన అజెండా అని ఆయన చెప్పారు. దళితుల ఉద్ధరణ కోసం వారికి రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా సముచితమైన స్థానం కోసం కొత్త రాజకీయం అవసరం అని ఆయన అభిప్రాయపడ్డారు. అదే సమయంలో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నుంచి దళితులు ఓటు వేసే వారుగానే ఉండిపోయారు తప్ప రాజ్యాంగబద్ధమైన పదవులు అందుకోలేకపోయారు అని ఆయన అన్నారు. ఈ రాష్ట్రలో ఎవరికి ఓటు వేసినా దళితుల స్థితిగతులు మారలేదని ఆయన చెప్పుకొచ్చారు. పదహారు శాతం పైగా ఓటు షేర్ కలిగిన దళితులకు రాజకీయ అధికారం తప్పనిసరిగా కావాల్సి ఉందని సునీల్ కుమార్ నొక్కి చెప్పారు. తాను ప్రధాన రాజకీయ పార్టీలలో చేరి వాళ్ళ నుంచి బీఫారం తీసుకుని బానిసగా మాత్రం బతకను అని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో కొత్త రాజకీయ పార్టీ అవసరం ఉందని అన్నారు. రాజకీయాలు డైనమిక్ అని ఎపుడు ఏమి జరుగుతుందో తెలియదు అన్నారు కాబట్టి తాను పార్టీ పెడతానా లేదా అన్నది వేచి చూడాలని అన్నారు. తాను రాజకీయ పార్టీ పెట్టడం వల్ల ఎవరికి నష్టం లాభం అన్నది తనకు అనవసరం అని సునీల్ కుమార్ చెప్పారు. దళితులు బాగుపడడమే తన లక్ష్యమని అదే తన టార్గెట్ అని కూడా నొక్కి చెప్పారు. ఏపీ రాజకీయాల్లో సామాజిక రాజకీయ మార్పు రావాల్సి ఉందని సునీల్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో కాపులు పెద్ద సంఖ్యలో ఉన్నారని వారి తరువాతా అత్యధిక సంఖ్యలో దళితులు ఉన్నారని ఆయన చెప్పారు. ఈ రెండు సామాజిక వర్గాలు కలిస్తే కనుక యాభై శాతం కంటే ఎక్కువ ఓటు బ్యాంక్ తమది అవుతుందని అన్నారు. ఆ దిశగా ప్రయత్నాలు అయితే సాగుతున్నాయని అన్నారు. అది తనతోనే కాదని 2005 నుంచి ఈ ఆలోచనలు ఉన్నాయని సునీల్ కుమార్ చెప్పడం విశేషం. సరైన సమయం వస్తే కచ్చితంగా ఈ ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయని కూడా ఆయన ఆశాభావం గా చెప్పారు. మాల మాదిగల మధ్యన కూడా విభేదాలు లేవని ఇపుడు అంతా ఒక్కటిగానే ముందుకు వస్తున్నారని ఆయన చెప్పారు రాష్ట్రంలో కాపులకు దళితులకు మధ్య సామరస్య వాతావరణమే ఉందని సునీల్ కుమార్ చెప్పారు. ఒక చుండూరు ఒక కారంచేడు లాంటి ఘటనలు అయితే ఎక్కడ కాపులు చేయలేదని అన్నారు. చిన్న పాటి గొడవలు మాత్రమే ఉన్నాయని అవన్నీ పట్టించుకోవాల్సింది లేదని అన్నారు. ఏపీలో కాపులకు ఐకాన్ గా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉన్నారని యాంకర్ గుర్తు చేసినపుడు సమయం వచ్చినపుడు ఎవరిని కలవాలో అందరినీ కలుస్తామని సునీల్ కుమార్ బదులిచ్చారు. దీనిని బట్టి చూస్తే ఫ్యూచర్ లో కాపులు ప్లస్ దళితులతో కొత్త పార్టీ రావచ్చు అన్న చర్చ అయితే సాగుతోంది.

## చేగుంట రైతు వెదిక లో వ్యవసాయ వారోత్సవాలు



**చేగుంట పెన్ సత్తా:** :ప్రజా పాలనలో – ప్రగతి ప్రణాళికలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా చేగుంట వ్యవసాయ రైతు వేదికలో మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళరావు అధ్యక్షతన అధ్వర్యంలో ఘనంగా రైతు వారోత్సవాలు నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు, బ్యాంకుల ద్వారా దీర్ఘకాలిక, స్వల్ప కాలిక పంట రుణాలు పైన రైతులకు అవగాహన కల్పించారు. రైతు శ్రేయస్సుకోసం రైతు సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివప్రసాద్, ఎంపీడీఓ చిన్నారెడ్డి,అగ్రికల్చర్ ,డిసిసిబీ బ్యాంక్ మేనేజర్ శశికాంత్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్,వ్యవసాయ సైంటిస్ట్ డాక్టర్ రామాంజనేయులు మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, మొహమ్మద్ ముజామిల్, అన్నం ఆంజనేయులు, స్టాలిన్ నర్సిములు, బాలిరెడ్డి, కాషాబోయిన శ్రీనివాస్, రఫీ, కుర్మ లక్ష్మి, లక్ష్మణ్ సెట్, రమేష్ సెట్, వివిధ గ్రామాల సర్పంచ్ లు ,క్లస్టర్ వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.....

## ఆయిల్ పామ్ సాగుపై డా. జిల్లెల చిన్నారెడ్డి కీలక వ్యాఖ్యలు.



**వనపర్తి జిల్లా పెన్ సత్తా:** వనపర్తిలో జరిగిన రైతు వారోత్సవాల్లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. చిన్నారెడ్డి గారు ఆయిల్ పామ్ సాగు ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యాంశాలు ఇవి

ఎందుకు ఆయిల్ పామ్:

– అత్యధిక దిగుబడి: వంటనూనె పంటల్లో ఆయిల్ పామ్ నంబర్ 1దిగుమతి తగ్గించుకోవడం భారత్ అత్యధిక వంటనూనె దిగుమతి చేసుకునే దేశం. మనమే పండిస్తే లాభం మలేషియా మోడల్: భూమధ్యరేఖకు దగ్గరగా ఉండటం వల్ల అక్కడ సాగు ఎక్కువ. మన వాతావరణం కూడా అనుకూలం

ప్రభుత్వ సహాయం గుంతలు తీయడం, డ్రిప్ సిస్టం, ఎరువులు, రవాణాకు సబ్సిడీ3 ఏళ్లకు దిగుబడి మొదలు. గెల కోసిన 24 గంటల్లో ఫ్యాక్టరీకి పంపాలి సంకిరెడ్డి పల్లె, బీచ్ పల్లి దగ్గర కొత్త ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు త్వరలో

రైతులకు అదనపు ఆదాయంఅంతర పంటలుగా కోకో, జాజికాయ వేసుకుంటే ఏడాది పొడవునా ఆదాయం ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, పత్తి, ఆముదం, కూరగాయలు సాగు చేయాలని సూచన

భవిష్యత్తుఆయిల్ పామ్ కు డిమాండ్ బాగా పెరుగుతుంది. రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.

కలెక్టర్ ఆదర్శ్ సురభి, హార్టికల్చర్ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వనపర్తి జిల్లాలి గోపాలపేట మండలం బుద్ధారం గ్రామంలో మంగళవారం ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆవిష్కరించారు.



**పెన్ సత్తా:** శివాజీ ధైర్యసాహసాలు, లౌకికవాదం, మహిళా గౌరవం యువతకు స్ఫూర్తి అని, ఆయన మార్గంలో నడిస్తే సమ సమాజం సాధ్యమని చిన్నారెడ్డి పేర్కొన్నారు. విగ్రహ ఏర్పాటుకు కృషిచేసిన శివాజీ యూత్‌ను అభినందించారు.


కార్యక్రమంలో సర్పంచ్ శేఖర్ గౌడ్, ఉప సర్పంచ్ శివాజీ, మాజీ జెడ్పి చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## నేడు 7.05 2026 ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**ఇంధన శాఖ ఆధ్వర్యంలో**

**చింతకాని పెన్ సత్తా: ప్రతినిధి.** నేడు07.05.2026 న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ కేంద్రాలు, ఇంధన శాఖ ఆధ్వర్యంలో చింతకాని మండలంలోని నాగులవంచ రైతు వేదిక నందు ఉదయం 9:30 కార్యక్రమం నిర్వహించబడును కావున చింతకాని మండల ప్రజా ప్రతినిధులు రైతు సోదరులు పాత్రికేయులు మరియు తోటి అధికారులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరు

## మానవత్వం చాటుకున్న కొప్పుల హరిదీప్ రెడ్డి: పేదింటి పెళ్లికి ఆర్థిక సహాయం!



**ఆత్మకూరు యం పెన్ సత్తా:** ఆపదలో ఉన్న వారికి అండగా 'కెహెచ్ఆర్ ఫౌండేషన్' -- ఇరవై వేల రూపాయల ఆర్థిక భరోసా.

పెద్దన్నలా వచ్చి ఆదుకున్నారు: మారబోయిన హరీష్ సోదరి పెళ్లికి కెహెచ్ఆర్ ఫౌండేషన్ సాయం.

సేవా పథంలో కొప్పుల హరిదీప్ రెడ్డి: ఆత్మకూరులో పేద కుటుంబానికి అభయం.

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు మారబోయిన హరీష్ కుటుంబం గత కొన్నేళ్లుగా తండ్రి కుమార్ గారి మరణంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. తాజాగా వారి ఇంట్లో చిన్న కూతురు పెళ్లి నిశ్చయం కావడంతో ఆర్థిక భారం పెరిగిన తరుణంలో కెహెచ్ఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది.కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి ఆ కుటుంబానికి రూ. 20,000/- నగదును అందజేశారు."కుటుంబంలో పెద్ద దిక్కు లేరనే లోటు రానివ్వకుండా, ఒక అన్నలా నేనున్నాను" అంటూ హరిదీప్ రెడ్డి ఆ కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు.

ఈ సేవా కార్యక్రమంలో యాట ప్రవీణ్, రాజు, మల్లేష్, రమేష్,లింగస్వామి, వినోద్, దిలీప్, శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం.

**భద్రాచలం శాలివాహన ప్రజాపతి కుమ్మర సంఘం ఆధ్వర్యంలో చేయూత.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా:** ఎటపాక మండలం పాలిటెక్నిక్ సమీపంలో నివాసం ఉంటున్న ఇందారపు వెంకటేశ్వర్లు గత కొన్ని నెలలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన భద్రాచలం శాలివాహన ప్రజాపతి కుమ్మర సంఘం సభ్యులు మానవత్వాన్ని చాటుతూ ముందుకు వచ్చారు. బుధవారం స్థానిక కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు వైద్య ఖర్చుల కోసం రూ.6,500 నగదు సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజ్జిగిరి రాజా కిరణ్, ఇందారపు లక్ష్మణ్, గంగాధర సతీష్, దరిపల్లి సత్యనారాయణ, ఆషాడపు నవీన్, సిలివేరు కోటేశ్వరరావు (కోటి), విజ్జిగిరి రవితేజ తదితరులు పాల్గొన్నారు. వైద్య సహాయం అందించిన సంఘ సభ్యులకు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పంటలు కొంటారా... లేక తన్నులు తింటారా

## భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- ✷ వరంగల్ రైతు సంగ్రామ సదస్సులో ప్రభుత్వానికి హెచ్చరించిన కేటీఆర్
- ✷ పండించిన ప్రతి గింజను కొనేదాకా కాంగ్రెస్ని వదిలిపెట్టం
- ✷ రాష్ట్రంలోని రైతన్నల అవస్థలపై కష్టాలపై ఆవేదన
- ✷ కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ ఇచ్చి సరిగ్గా నాలుగేళ్ల అయిన సందర్భంగా వరంగల్ లో సభ
- ✷ రాహుల్ గాంధీ డిక్లరేషన్ పేరుతో రాష్ట్ర రైతులను వంచించారు అన్న కేటీఆర్
- ✷ కాంగ్రెస్ వచ్చింది గతంలో ఉన్న వ్యవసాయ సంక్షోభాన్ని తెచ్చింది అన్న కేటీఆర్
- ✷ పలు తీర్మానాలను చేసిన రైతు సంగ్రామ సదస్సు



**పెన్ సత్తా:** హనుమకొండ రైతులు పండించిన పంటలను కొంటారా లేదా 70 లక్షల తెలంగాణ రైతన్నల చేతిలో తన్నులు తింటారా అని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ రైతన్నల పంటలను కొనకుంటే గ్రామ గ్రామాన తెలంగాణ రైతన్నలు నాగళ్లను మడత పెట్టి మరి సరిహద్దుల వరకు ఉరికిస్తారని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ రైతన్నల చైతన్యాన్ని తక్కువ అంచనా వేయొద్దని కేటీఆర్ హెచ్చరించారు.

తెలంగాణలో రైతన్నల పంటలు అన్ని చివరి గింజ దాకా కొనేదాకా కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టేదే లేదని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ ఇచ్చి సరిగ్గా నాలుగు సంవత్సరాలైనా ఒక్క హామీని నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ వరంగల్ లో ఏర్పాటు చేసిన రైతు సంగ్రామ సదస్సు సభలో కేటీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేస్తున్న తీరుపైన విరుచుకుపడ్డారు.

రైతన్నలు ఆందోళన చెందవద్దని, ఆత్మహత్యల గురించి ఆలోచించవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. అవసరమైతే కాలర్ పట్టుకొని కాంగ్రెస్ పార్టీని నిలదీద్దామని, గ్రామ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను తన్ని తరిముదాము కానీ ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కేవలం కొన్ని పంటలకు బోనస్ ఇవ్వాల్సి వస్తుందన్న ఏకైక ఉద్దేశంతోనే రాష్ట్రంలోని రైతన్నలను మోసం చేస్తున్నదని కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డికి సిగ్గు, శరం ఉంటే రైతన్నల కష్టాలను పట్టించుకోవాలని, లేకుంటే తెలంగాణ రైతన్నలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తన్ని తరిముతామని హెచ్చరించారు. గత 48 గంటల్లో దాదాపు ఎనిమిది మంది రైతన్నలు రాష్ట్రంలో ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్ ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే దీనికి కారణమన్నారు.

రైతన్నలు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కూడా కొనుగోలు చేయలేని చేతగాని దద్దమ్మ దగుల్బాజీ ప్రభుత్వం కాంగ్రెస్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండున్నర సంవత్సరాల్లో రైతన్నలను నిండా ముంచుతున్న కాంగ్రెస్ పార్టీ నాలుగు సంవత్సరాల క్రితం రాహుల్ గాంధీని తెచ్చి రైతు డిక్లరేషన్ పేరిట అడ్డగోలుగా హామీలు ఇచ్చి రైతులతో ఓట్లు వేయించుకున్నదని మండిపడ్డారు. రాహుల్ గాంధీ రైతు హామీలు ఇచ్చి డిక్లరేషన్ పేరిట ఓట్లు దోచుకొని ఢిల్లీకి పారిపోయారని, తెలంగాణ రైతన్నలు ఆత్మహత్యల పాలవుతుంటే, అవస్థలకు గురవుతుంటే రాహుల్ గాంధీ ఎక్కడ ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు.

రైతు భరోసా, రైతు రుణమాఫీ, పంటలకు బోనస్, పంటల కొనుగోళ్లు, యూరియా సరఫరా, కరెంటు కోతలు ఇలా రాష్ట్ర రైతాంగం పూర్తి సంక్షోభం దిశగా పోతున్నదని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మేల్కొని రైతన్నల కష్టాల పైన దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. రైతన్నలు ఇంత అవస్థలు పడుతుంటే సిగ్గులేకుండా కాంగ్రెస్ పార్టీ రైతు వారోత్సవాలు, రైతు మేళాల పేరిట టైం పాస్ చేస్తున్నదన్నారు.

ఎన్నికల ముందు 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి చివరికి 12 వేల కోట్ల రూపాయలు మాత్రమే చేసి రైతులను మోసం చేయడంతో అనేకమంది రైతన్నలు అప్పుల పాలయ్యారన్నారు. రైతులను రెచ్చగొట్టి బ్యాంకుల నుంచి రెండు లక్షల రుణాలు తెచ్చుకోవాలి, మాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. రైతుల ఖాతాల్లో రైతు బంధు రావడం లేదు కానీ రాహుల్ గాంధీకి మాత్రం ప్రతి నెల టంచనుగా డబ్బులు పడుతున్నాయని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ లో ప్రెస్ క్లబ్ లో సమావేశం పెట్టి మరి రైతులకు రుణమాఫీ అంశంలో చర్చకు రావాలని రేవంత్ రెడ్డిని సవాలు చేస్తే పారిపోయిన పిరికిపంద అని కేటీఆర్ అన్నారు.

ఒకప్పుడు కాంగ్రెస్ పాలనలో అన్నదాతలకు అడ్రస్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రం, భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో వ్యవసాయ రంగానికి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. కానీ మళ్ళీ ఈ కాంగ్రెస్ పాలనలో ఆత్మహత్యలు, పాముకాట్లు, వ్యవసాయ సంక్షోభం వంటి అన్ని సమస్యలు తిరిగి వస్తున్నాయి అన్నారు.

వ్యవసాయ సంక్షేమ పథకాలు అన్నింటిని రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మరి మూడేళ్ల లోపే మూడు లక్షల డెబ్బై వేల కోట్ల రూపాయల అప్పు తెచ్చి ఎవరికి దోచి పెట్టిందని కేటీఆర్ ప్రశ్నించాడు. కనీసం ఎరువులు ఇవ్వడం చేతకాని ఎధవల సర్కార్ కాంగ్రెస్ పార్టీ అని పంటల కొనుగోలును పక్కకు పెట్టి కమిషన్లు, కాంట్రాక్టుల పైననే కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించిందన్నారు. రైతులు ఎండల్లో నిలబడి చక్కర వచ్చి పడిగాపులు పడి పడిపోతుంటే ఢిల్లీకి విమానాల్లో చక్కర్లు కొడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఇంత వ్యవసాయ సంక్షోభ పరిస్థితులు ఉన్నా రైతు మరణాలు కొనసాగుతున్న ఇప్పటిదాకా ఒక్క సమీక్షా సమావేశాన్ని కూడా నిర్వహించిన పాపాన పోలేదన్నారు.

కాంగ్రెస్ పార్టీ బీజేపీ దేశంలో జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలనే కొనసాగిస్తుందన్నారు. బీజేపీ పార్టీ కూడా నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి రైతుల నిరసనతో వెనక్కి తగ్గిందని స్వయంగా ప్రధాన మంత్రి క్షమాపణ కోరిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక నాలుగు పంట సీజన్లు వచ్చినయి కానీ పండించిన పంటను కొనుగోలు చేయమన్న ప్రతిసారి రైతులకు కష్టాలే ఎదురవుతున్నాయని, కొనుగోలు కేంద్రాలు పెట్టక, పెట్టిన కొనుగోలు కేంద్రాలలో పంటను కొనుగోలు చేయక తీవ్రంగా అవస్థల పాలు చేస్తున్నదని కేటీఆర్ అన్నారు.

ఈ సందర్భంగా రైతన్నల పంటలను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, ఆత్మహత్యలకు సంతాపం ప్రకటించి రైతు మరణాల పాలైన రైతన్నలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వరంగల్ రైతు డిక్లరేషన్ ను సంపూర్ణంగా అమలు చేయాలని, రైతుల రుణమాఫీని సంపూర్ణంగా పూర్తి చేయడంతో పాటు రైతు భరోసా బకాయిలు చెల్లించాలని తీర్మానాలు చేశారు.

# రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను మాత్రమే సరఫరా చేయాలి.

- జిల్లా కలెక్టర్ అంకిత్.
- వానాకాలం ఎరువులు, విత్తనాలు సన్నద్ధతపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా:** ప్రజాపాలన-- ప్రగతి ప్రణాళిక 99 రోజుల రైతుల వారోత్సవంలో భాగంగా విత్తనాలు, ఎరువుల డీలర్లకు అవగాహన, వానాకాలం సీజన్‌కు సంబంధించిన ఎరువుల సన్నద్ధతపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, సంబంధిత శాఖల అధికారులు, విత్తనాలు మరియు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 6,59,743 ఎకరాల్లో సాగు కొనసాగుతుందని తెలిపారు. ఇందులో సుమారు 2.25 లక్షల ఎకరాల్లో పత్తి, 1 లక్ష ఎకరాల్లో మొక్కజొన్న, 1.75 లక్షల ఎకరాల్లో వరి పంటలు సాగు అవుతున్నాయని వివరించారు. గత సంవత్సరం జిల్లాలో అధిక దిగుబడులు సాధించామని, ఈ వానాకాలంలో కూడా అదే స్థాయిలో ఉత్పత్తి లక్ష్యంగా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. రైతుల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ప్రతి డీలర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, గుర్తింపు పొందిన సంస్థల నుంచే విత్తనాలు, ఎరువులను సేకరించి ప్రభుత్వ నిర్దేశించిన ధరలకు పారదర్శకంగా విక్రయాలు జరపాలని ఆదేశించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఉండకూడదన్నారు.

ఎరువుల నిల్వలు, సరఫరాపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని పేర్కొంటూ జిల్లా మరియు మండల స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి యూరియా సహా ఇతర ఎరువుల నిల్వలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు, నాణ్యత లేని ఎరువులు సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఎరువుల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ విత్తనాలు, ఎరువుల సరఫరా ఎంతో సున్నితమైన అంశమని, డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించి కొరత రాకుండా చూడాలని సూచించారు. జిల్లా అంతర్రాష్ట్ర సరిహద్దులో ఉండటంతో పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ నుండి రైతులు ఇక్కడికి వచ్చి ఎరువులు కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తక్కువ ధరకు లభిస్తాయని భావించి నాణ్యత లేని విత్తనాలు కొనుగోలు చేసే పరిస్థితులు ఉండవచ్చని, అలాంటి ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఎక్కడైనా అనుమానాస్పదంగా విత్తనాలు లేదా ఎరువుల విక్రయాలు జరుగుతున్నట్లయితే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. గత సంవత్సరంలో జిల్లాలో ఐదు నకిలీ విత్తనాల కేసులు నమోదయ్యాయని, ఈసారి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఎరువుల వినియోగం, నిల్వ, నాణ్యత ప్రమాణాలు, స్టాక్ నిర్వహణ, ఆన్‌లైన్ నమోదు విధానాలపై డీలర్లకు సమగ్ర అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాలు ఎరువుల డీలర్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై నిత్యావసర భారాలు మోపుతున్న కేంద్రం

- పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- సిపిఐ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ప్లకార్డులు, ఖాళీ సీలిండర్లతో ధర్నా




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా:** ,కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశప్రజలకోసం కాకుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుండంవల్లే సామాన్య ప్రజలపై నిత్యావసర భారాలు విపరీతంగా పెరుగుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాళీ సిలిండర్లు, ప్లకార్డులతో వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భగా కూనంనేని మాట్లాడుతూ ఆకాశాన్నంటుతున్న గ్యాస్ ధరలతో సామాన్యుడి వంటిల్లు మండుతుంటే ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నిత్యావసరాల ధరల నివారణకు చిత్తశుద్ధితో చర్యలు చేపట్టకుండా, కార్పొరేట్ శక్తుల దోపిడీకి ఎర్రటి తివాచీ పరుస్తున్నారని మండిపడ్డారు. ప్రజాపంపిణీ వ్యవస్థను అటకెక్కించి పేదల నోటికాడ కూడును లాగేస్తున్నారని, వెంటనే పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అయన డిమాండ్ చేశారు. ప్రజల ప్రాథమిక అవసరాలను హక్కుగా గుర్తించి నెరవేర్చాల్సింది పోయి, వాటిని వ్యాపార వస్తువులుగా మార్చడం సిగ్గుచేటన్నారు. దేశంలో ఇంధన కొరతపై ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళికే లేదని, ఇప్పటికైనా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా సామాన్యుడి గొంతుకై నిలబడతామని, ఈ పోరాటాలను గ్రామ గ్రామానికి ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, నాయకులు కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, వంగ వెంకట్, ఎస్ కె ఫహీమ్, దీటి లక్ష్మీపతి, కె రత్నకుమారి, మునిగడప పద్మ, కార్పొరేటర్లు, కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# రైల్వే ఉద్యోగాల కోతలకు వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ పోస్ట్‌కార్డు ఉద్యమం.

- ప్రధాని ఉ రైల్వే మంత్రికి పోస్టుకార్డులు -- యువత ఆగ్రహం వెల్లువ
- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్.



**వలిగొండ మండలం పెన్ సత్తా:** మండల కేంద్రంలోని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ వద్ద పోస్ట్ కార్డు ఉద్యమం కొనసాగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ

భారత రైల్వేలో 2% ఉద్యోగాల కోత నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఇప్పటికే ఉన్న మూడు లక్షల ఖాళీలను భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆర్‌ఆర్‌బీ (==దీ) పరీక్షల ఫలితాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మండల కౌన్సిల్ ఆధ్వర్యంలో పోస్ట్‌కార్డు ఉద్యమం నిర్వహించబడింది. దేశ ప్రధాని మరియు రైల్వే మంత్రికి పోస్టుకార్డులు పంపించారు.

ఈ పోస్టుకార్డుల ద్వారా రైల్వే ఉద్యోగాలపై కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ యువత తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

భారత రైల్వేలో మొత్తం 14,80,455 పోస్టులు ఉండగా ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది సుమారు 10 లక్షలే ఉన్నారని తెలిపారు. దాదాపు 3 నుండి 4 లక్షల వరకు ఖాళీలు ఉన్నాయని, అలాంటి పరిస్థితిలో రైల్వే బోర్డు తీసుకున్న 2% ఉద్యోగాల కోత (29,608 పోస్టులు) నిర్ణయం పూర్తిగా అన్యాయమని అన్నారు.

ఇప్పటికే లక్షల సంఖ్యలో ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయకుండా, మరోవైపు ఉద్యోగాలను తగ్గించడం యువత భవిష్యత్తుపై నేరుగా దాడి అని ఏఐవైఎఫ్ విమర్శించింది. ఖాళీలు ఉన్నప్పుడు నియామకాలు ఎందుకు చేపట్టడం లేదు? ==దీ పరీక్షల ఫలితాలు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి అని అన్నారు. ఉద్యోగాలను పెంచాల్సింది పోయి ఎందుకు తగ్గిస్తున్నారు అని అన్నారు. ఇది సంస్కరణనా, లేక ఉద్యోగాల నిర్మూలననా అని ప్రశ్నించారు.

ఇప్పటికైనా రైల్వేలోని అన్ని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

2% ఉద్యోగాల కోత నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలి

==దీ పరీక్షల ఫలితాలను వెంటనే విడుదల చేయాలి

యువతకు శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పించాలి

ఈ యువజన వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించకపోతే దేశవ్యాప్తంగా భారీ స్థాయి ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహాచారి, సహాయ కార్యదర్శి గుండెగని నాగరాజు, కనకపోయిన నందు, రాకేష్, ఏఐవైఎఫ్ మాజీ నాయకులు సల్వాద్రి రవీందర్, బొడిగ సుదర్శన్, కట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నమండవ చెరువు నుంచి అక్రమంగా నీరువిడుదల

అక్రమ నీరు విడుదలని పరిశీలించిన మండల బిఆర్ఎస్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు .



**చింతకాని పెన్ సత్తా:** **ప్రతినిధి.**చింతకాని మండలం చిన్న మండవ గ్రామం లోపెద్ద చెరువులో గల నీటిని మత్స్య శాఖకు సంబంధించిన వారు అక్రమంగా వృధాగా విడుదల చేస్తున్నారు.

కావున రాబోయే వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఉన్న నీటిని వృధాగా పోగొట్టుకోవడం సరైనది కాదు

రైతులు పరిశీలించి అక్రమ నీటి విడుదలను నిరోధించుటకు సహకరించగలరు

మన గ్రామంలో పెద్దచెరువు నుండి ఇంత నీరు, నిరూపయోగంగా పోతుంటే, గ్రామ రెవిన్యూ అధికారులు, ఎందుకు పట్టించుకోవడం లేదు, , తక్షణమే స్పందించి ఈ అక్రమాన్ని వెంటనే నిలదియాలి, హృదగా పోయే పెద్దచెరువు నీటిని ఆపివేయాలి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పర్సగాని ఏడుకొండలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరీదు రామకృష్ణ మోచర్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారుం

# రాఘవపురంగ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ నర్సరీని పరిశీలించిన ఉపసర్పంచ్

**చింతకాని పెన్ సత్తా:** **ప్రతినిధి.**రాఘవపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ నర్సిరిని పరిశీలించడం జరిగింది, వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని మొక్కల సంరక్షణ, మొక్కలపై షడ్ నెట్టు వాటిని పరిశీలించి సూచనలు చేయడం జరిగింది, ఒక నెల రోజులు జాగ్రత్త తీసుకోవాలని సిబ్బందికి చెప్పడం జరిగింది, ఉప సర్పంచ్ అబ్బూరి మహేష్, వార్డు సభ్యులు కాంపెల్లి రమేష్, మేట్ నాగసాయి అర్చన పరిశీలించడం జరిగింది



# మిషన్ భగీరథ నీరు బోర్ నీరు నాణ్యతను పరీక్షించడం వంటి చర్యలు చేపడుతున్న గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.



**చింతకాని పెన్ సత్తా:** **ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలో బుధవారం నాడు వేసవి కాలంలో తాగునీటి సమస్యలను పరిష్కరించడానికి గ్రామ సర్పంచ్‌లు, గ్రామ సెక్రెటరీ పాతవిబోర్లు మరమ్మతులు చేయడం మరియు నీటి నాణ్యతను పరీక్షించడం వంటిచర్యలుచేపడుతున్నారు. ఈ చర్యల ద్వారా సర్పంచ్‌లు గ్రామాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా, ముఖ్యంగా వేసవిలో నీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, గ్రామ సెక్రెటరీ ఉమారాణి, వాటర్ టెస్టింగ్ ఆఫీసర్ జొన్నలగడ్డ సతీష్, ప్రసన్న,తదితరులు హాజరయ్యారు.

# రాజీ పడదగిన కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించాలి: జడ్జి కళార్చన.

**వనపర్తి జిల్లా పెన్ సత్తా:** వనపర్తి: ప్రజలకు తక్కువ ఖర్చుతో, సత్వర న్యాయం అందించేందుకు రాజీ పడదగిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీమతి కళార్చన పిలుపునిచ్చారు.

బుధవారం జిల్లా న్యాయస్థానంలో పోలీసు అధికారులు, కోర్టు సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జూన్ 20వ తేదీ వరకు జిల్లా కోర్టుల్లో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, రోడ్డు ప్రమాద పరిహార కేసులు, చెక్ బౌన్స్, బ్యాంకు రికవరీ, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించడం వల్ల కక్షిదారులకు సమయం, ధనం ఆదా అవుతుందని అన్నారు. వివాదాలు పెంచుకుంటే జీవితకాలం కొనసాగుతాయని, రాజీపడితే అప్పుడే సమసిపోతాయని పేర్కొన్నారు.జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతానికి పోలీసు, కోర్టు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని




సూచించారు. ప్రతి కక్షిదారునికి లోక్ అదాలత్ ప్రయోజనాలు వివరించి రాజీకి ఒప్పించాలని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా న్యాయమూర్తులు కార్తీక్ రెడ్డి, శ్రీలత, అశ్విని, ఋూా గిరిబాబు, జ×లు రాంబాబు, సుగంధరత్నం, ూ×లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

# యువతి యువకులు మెగా జాబు మేళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.



**వలిగొండ మండలం పెన్ సత్తా:** .మే 10 తారీకు నిర్వహించబోయే కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమం భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కూమర్ రెడ్డి గారి కూతురు యువ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి గారి ఆధ్వర్యంలో వారి ఆదేశాల మేరకు వలిగొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ మరియు గ్రామ గ్రామాన పోస్టర్లు పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎం సయ్యద్, అక్కంపల్లి ఉపసర్పంచ్ కృష్ణ, రాము, బాలు,విక్రమ్, వెంకటేష్, రవి,నాగేందర్,యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేవైసీ అప్డేట్ చేయించుకోండి.

బ్యాంకు మేనేజర్ నాగ సురేష్.

**చింతకాని పెన్ సత్తా:** **ప్రతినిధి.** మండల పరిధిలోని నాగులవంచ గ్రామీణ బ్యాంకు లో గల ఖాతాదారులు తమ కేవైసీ ని అప్డేట్ చేయించుకోగలరని బ్యాంకు మేనేజర్ నాగ సురేష్ తెలిపారు.తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఇ కే వై సి అప్డేట్ కోసం నాగులవంచ గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహిస్తున్న క్యాంప్‌కు తప్పనిసరిగా హాజరుకావాలి.

ఇ కే వై సిఅప్డేట్ చేయకపోతే మీ బ్యాంక్ ఖాతా హోల్డ్ లో పడే అవకాశం ఉంది. అప్పుడు మీ ఖాతా ద్వారా లావాదేవీలు చేయడం కష్టమవుతుంది.

అందువల్ల క్రింది పత్రాలతో రావాలి.కావలసిన పత్రాలు

1)ఆధార్ కార్డుజిరాక్స్,2)బ్యాంక్ పాసుబుక్ ఒరిజినల్,3)ఫోటో -1,4)పాన్ కార్డు జిరాక్స్.

సమయం

07-05-2026 ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1.00 వరకుఅనిబ్యాంకు మేనేజర్ నాగ సురేష్ తెలిపారు.

## న్యాయవాదులు అందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలి.

- ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్



**వలిగొండ మండలం పెన్ సత్తా:** తెలంగాణ రాష్ట్రంలో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులకు ఆరోగ్య కార్డుల జారీలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, న్యాయవాదుల సంక్షేమం కోసం అదనపు నిధులను కేటాయించి 2019 తర్వాత ఎన్ని రోజులు అయినా న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేస్తూ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

తెలంగాణ స్టేట్ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా 2019 నుండి ఆరోగ్య కార్డులు కొత్తగా నమోదైన వేలాది మంది న్యాయవాదులకు ఇంకా ఈ కార్డులు అందలేదని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల న్యాయవాదులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మామిడి వెంకట్ రెడ్డి గారు తెలిపారు.

ఆరోగ్య కార్డుల అందరికీ జారీ చేయాలని,బార్ కౌన్సిల్ మరియు బార్ అసోసియేషన్ల నుండి జాబితాలను సేకరించి, అర్హులైన న్యాయవాదులందరికీ కార్డులు అందజేయాలి. చనిపోయిన న్యాయవాదుల పేర్లు ఇంకా జాబితాలో ఉండటం వల్ల నిధులు వృధా అవుతున్నాయి. ప్రతి ఏటా బార్ కౌన్సిల్ జాబితాను సరిచూసి ప్రీమియం చెల్లించాలి. ప్రస్తుత బీమా పరిమితి రూ. 2 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచాలి.ఆరోగ్య బీమాను న్యాయవాదుల తల్లిదండ్రులకు కూడా వర్తింపజేయాలి.రాష్ట్ర వెల్ఫేర్ ట్రస్ట్‌కు అదనంగా రూ. 400 కోట్లు కేటాయించాలి. అలాగే, గత 20 ఏళ్లుగా ప్రభుత్వం ఎటువంటి గ్రాంట్లు ఇవ్వలేదని, ఇప్పటికైనా ఏడాదికి కనీసం రూ. 10 కోట్లు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు

న్యాయవాదుల సంక్షేమం కోసం బార్ కౌన్సిల్ సభ్యులు, అన్ని బార్ అసోసియేషన్లు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్క దువా సోమయ్య, అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తడ్కా మోహన్, పాల్వంచ జగతయ్య, ఎండి నిహాల్, సహాయ కార్యదర్శి సీసా శ్రీనివాస్, శ్రీహరి, చింతల రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్, జిల్లా కమిటీ సభ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి, పిడుగు ఐలయ్య ,మల్లేష్ ,ఎండి హమీద్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు.. బోరిగాం గ్రామంలో అవగాహన



**బోరిగాం ఇచ్చోడ, మే 06 అదిలాబాద్ జిల్లా పెన్ సత్తా:**ఇచ్చోడ మండలం బోరిగాం గ్రామంలో-"రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం, ఆదిలాబాద్ చెందిన సీనియర్ శాస్త్రవేత్త శివచరణ్ , సురేష్ వ్యవసాయ విస్తరణ అధికారి సంజీవ్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులతో మాట్లాడు తూ ఆధునిక వ్యవసాయ పద్ధతులపై పలు ముఖ్య సూచనలు చేశారు. ముఖ్యంగా యూరి యా వినియోగాన్ని తగ్గించడం, సాగు ఖర్చు లను నియంత్రించడం, నేల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా పద్ధతులు పాటించడం అవసరమ ని సూచించారు. అలాగే సమీకృత వ్యవసాయం (ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్), పంట మార్పిడి పద్ధతులు పాటించడం ద్వారా దిగుబడులు పెంచుకోవచ్చని వివరించారు. రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తూ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, మార్కె ట్లో గిరాకీ ఉన్న పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. అదనంగా సాగునీటి వినియోగాన్ని సమర్థంగా నిర్వహించడం ద్వారా నీటి వనరులను సంరక్షించాల్సిన అవసరాన్ని కూడా వారు నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఆసిఫ్ ఖాన్ రైతులు పాల్గొన్నారు

## రైతులకు మెరుగైన సేవలు అందించడమే మా లక్ష్యం

- చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కొండపల్లి శేఖర్ రెడ్డి
- ప్రభుత్వ ఆదేశాలతో సోసైటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం.



**చింతకాని పెన్ సత్తా: ప్రతినిధి.**చింతకాని:-చింతకాని మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గాన్ని తిరిగి కొనసాగించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు బుధవారం సొసైటీ చైర్మన్‌గా కొండపల్లి శేఖర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు.గతంలో బాధ్యతలు నిర్వహించిన పాలకవర్గాలనే కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో ఆయన తన సభ్యులతో కలిసి కార్యాలయంలో తిరిగి పాలనను ప్రారంభించారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి పాలకవర్గ సభ్యులు అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని రైతులకు సొసైటీ ద్వారా అందాల్సిన అన్ని సదుపాయాలను సకాలంలో అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యవసాయ పనుల సమయంలో రైతులు ఎరువులు,విత్తనాలు లేదా రుణాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులకు సూచించారు.?ప్రస్తుత సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించాలని ఆయన ఆదేశించారు.?రైతుల నుండి పంట సేకరించే ప్రక్రియ వేగవంతం చేయాలని,

కేంద్రాల వద్ద తాగునీరు,నీడ వంటి కనీస వసతులు ఉండాలని సిబ్బంది రైతులతో సమన్వయం చేసుకుంటూ సేవలందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో శ్రీనివాసరావు, సిబ్బంది,వివిధ గ్రామాల పాలకవర్గ సభ్యులు, సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్నపురెడ్డిపల్లి లో ఘనంగా వెంకటేశ్వరస్వామి వారి మహా కుంభాభిషేకం.

- సతీ సమేతంగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.
- ఆనందగిరి గుట్టల పై వైభవంగా అయ్యప్ప స్వామి ప్రతిష్ఠా మహోత్సవం -- పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా: ప్రతినిధి మే 06,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అన్నపురెడ్డిపల్లి మండలం అన్నపురెడ్డి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహా కుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ ఆగమ శాస్త్రానుసారంగా ఈ మహోత్సవం ఘనంగా జరిగింది.

ఈ మహోత్సవానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీ సమేతంగా హాజరయ్యారు. ఆయనతో పాటు అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన కలశాభిషేకం, విశేష పూజలు, అర్చన కార్యక్రమాలలో మంత్రి పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.

మహోత్సవంలో భాగంగా అగ్ని ప్రతిష్ఠతో యజ్ఞ కార్యక్రమాలు ప్రారంభమై, పుణ్యాహవాచనం, వాస్తు శాంతి, మహాసంకల్పం, విశేష హోమాలు నిర్వహించ బడ్డాయి. అనంతరం కలశ స్థాపన చేసి, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పవిత్ర తీర్థ జలాలతో కుంభాభిషేకం నిర్వహించారు. ఆలయ గోపురం, విమానం, ధ్వజస్తంభం, గర్భగుడికి ప్రత్యేకంగా కుంభాభిషేకం జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, స్నపన తిరుమంజనం, అర్చనలు, అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించగా, పుష్పాలంకరణతో ఆలయం శోభాయమానంగా అలంకరించబడింది. అనంతరం మహా మంగళహారతి, తీర్థప్రసాదాల పంపిణీ, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించబడగా, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం పొందారు.

అనంతరం మంత్రి చంద్రుగొండ మండలం మద్దుకూరు గుంపెనలోని ఆనందగిరి గుట్టలపై భక్తుల సహకారంతో నిర్మితమైన శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో నిర్వహించిన ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ మహోత్సవం మే 01-2026 నుండి మే 06-2026 వరకు వేద మంత్రోచ్చారణల నడుమ ఆగమ శాస్త్రానుసారంగా నిర్వహించబడింది. ఇందులో భాగంగా అగ్ని ప్రతిష్ఠ, మహాసంకల్పం, యజ్ఞాలు, విశేష హోమాలు, కలశ స్థాపన, ప్రతిష్ఠా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీ సమేతంగా,జిల్లా కలెక్టర్ అంకిత్ తో కలసి మహోత్సవం లో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం స్వామివారి అన్నప్రసాదాన్ని భక్తి శ్రద్ధలతో స్వీకరించారు. కార్యక్రమం మొత్తం భక్తి భావంతో సాగగా, ఆలయ పరిసరాలు "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో మార్మోగాయి.

మహోత్సవాలు ప్రశాంతంగా, ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టాయి. భక్తులకు తాగునీరు, వైద్య సేవలు, రవాణా, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలు సమర్థవంతంగా కల్పించబడ్డాయి.

ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ ట్రస్టు సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రాచలం బ్రిడ్జి మలుపు- ప్రమాదాలకి తలుపు...

### ఈ మధ్యకాలంలోనే మూడు ప్రమాదాలు జరగడం బాధాకరం...




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా: ప్రతినిధి మే 06** ,అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి అని ఆగ్రహం వ్యక్తం చేసిన భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు ఇమంది నాగేశ్వరరావు.వివిధ ప్రాంతాల నుంచి భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులు మరియు ఇతర ప్రదేశాల నుంచి వచ్చే ప్రజలు బ్రిడ్జి దాటిన తరువాత రోడ్డు మలుపు ప్రమాదాలకు తలుపులా మారింది. ఈ మధ్యకాలం లోనే మూడు రోడ్డు ప్రమాదాలు జరగడం గమనార్హం. అయినను అధికారులు సరైన రోడ్డు భద్రతా సాంకేతాలు ఏర్పర్చకపోవడం బాధాకరం. సైన్ బోర్డులు మరియు హెచ్చరికలు సంబంధిత విభాగం ఇప్పటికే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం చాలా దురదృష్టకరం. రోడ్డు భద్రతా సైడ్ రైలింగ్ , సైన్ బోర్డులు, రోడ్డు గీతాలు మరియు రోడ్డు బోర్డర్లలో రేడియం స్టిక్కరింగ్ త్వరితగతిన ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు.

## పాతర్లపాడు గ్రామంలో విద్యుత్ డి బి నుంచి మంటలు

### అప్రమత్తమైన ప్రజలు తప్పిన పెద్ద ప్రమాదం



**చింతకాని పెన్ సత్తా: ప్రతినిధి.**చింతకాని మండలం పాతర్లపాడు గ్రామం లో ఐదీ పేలుడు లాంటి శబ్దం... వెంటనే మంటలు చెలరేగిన ఘటన హుటాహుటిన స్పందించిన పాతర్లపాడు గ్రామ సర్పంచ్ ఓబినబోయిన లక్ష్మి- అచ్చయ్య పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజల సహకారం తో మంటలు అదుపులోకి తీసుకురావటం జరిగింది.

## బహిరంగ సభను జయప్రదం చేయండి..



బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ పాశం భాస్కర్ పిలుపు...

**వలిగొండ మండలం పెన్ సత్తా:** వలిగొండ మండల కేంద్రంలో బోళ్ల సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా శ్రీ పాశం భాస్కర్ గారు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మే 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే భారీ బహిరంగ సభకు వలిగొండ మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో నీ ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలుపుటకు ఈ 10 తేదీన సుమారు 7152 కోట్ల తో అనేక అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని, రాబోయే రోజులలో తెలంగాణ అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందని, అదేవిధంగా తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేయడానికి కార్యకర్తలు కంకణ బద్ధులు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, జిల్లా నాయకులు కందుల తానేష, మంద నరసింహ, రాస వెంకట్, మైసొల్ల రామ నర్సు ,మండల ఉపాధ్యక్షులు మందుల నాగరాజు, మందడి రంజిత్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు లింగస్వామి గౌడ్, గంగ దారి దయాకర్, పిన్నింటి నరేందర్ రెడ్డి ,మండల కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేశం, వార్డ్ మెంబర్ దంతూరి అరుణ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రామచంద్రం, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు వట్టి పల్లి సంతోష్, సైదుల్ రెడ్డి, రాజేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కళ్యాణ పోతురాజు విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు



**ఎలమంచిలి పెన్ సత్తా:** ఎలమంచిలి మండలంలోని మర్రిబంద గ్రామంలో కొత్తగా నిర్మించిన శ్రీ కళ్యాణ పోతురాజు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అలాగే శ్రీ కళ్యాణ పోతురాజు విగ్రహాన్ని పునఃప్రతిష్ఠ చేశారు. విశ్వక్సేన పూజ, పుణ్యహవచనం, హోమం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పలువురు ఆలయానికి విచ్చేసి శ్రీ కళ్యాణ పోతురాజును దర్శించుకుని పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు బోద్దపు శ్రీనివాసరావు, టిడిపి రూరల్ అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, గెంజి శ్రీనివాసరావు, ఎక్స్ జడ్పిటిసి , టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ, టిడిపి పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, అందే రమణ, లాలం సోమినాయుడు, రాజాన సంతోష్ కుమార్, గుప్తా ఊట సతీష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైతంగం రసాయన మందులు వాడకం తగ్గించాలి

- పచ్చి రొట్ట జీలుగు వినియోగించూసుకోవాలి
- అగ్రికల్చర్, ఏ ఈ హరిప్రసాద్



**చేగుంట / పెన్ సత్తా:** చేగుంట మండలం అనంత సాగర్ గ్రామం లో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్శిటీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా డా. ఏవి రామాంజనేయులు రైతుల తో మాట్లాడుతూ పంటలలో అధిక యూరియా వాడకం తగ్గించాలని సూచిస్తూ - పచ్చి రొట్ట, జీలుగ మరియు నవ ధాన్యాల విత్తనాలు కలిపి పొలం లో 45 రోజుల పాటు పెంచి కలియ దున్నితే భూమిలో నత్రజని శాతం పెరుగుతుంది అని తెలియచేసారు. అంతే కాకుండా రసాయన మందుల వాడకం తగ్గించి, పంట పురుగులను ఎదురుకొనేందుకు లింగ ఆకర్షణ బుట్టలు వాడటం, పంట పొలాల్లో కొన్ని చోట్ల పంగ కర్రలు ఏర్పాటు చేయాలని సూచించారు. రసాయనాలు తప్పనిసరి పరిస్థితి లో మాత్రమే వాడాలి అని కోరారు. అంతే కాకుండ పంట మార్పిడి పాటించడం, సాగు నీటిని ఆదా చేయడం, సేంద్రియ పద్ధతులను పాటించడం ద్వారా రైతులకు కలిగే లాభాల పై మాట్లాడారు. ఈ కార్యక్రమం లో రైతులు, వారి పంటలలో ఎదుర్కొంటున్న సమస్యలను శాస్త్రవేత్తలతో మాట్లాడి సలహాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ (వ్యవసాయ శాత్రవేత్త), చేగుంట మండల వ్యవసాయాధికారి హరి ప్రసాద్, అనంతసాగర్ సర్పంచ్ వెంకటేశంగారి శ్రీధర్, ఉపసర్పంచ్ చిక్కుడు స్వామి, అనంతసాగర్ వ్యవసాయ విస్తరణ అధికారి మాధవి, మరియు 54 మంది రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# అమ్మాయిలకు అమెజాన్ బంపర్ ఆఫర్

దేశంలోని తక్కువ ఆదాయ నేపథ్యం ఉన్న మహిళా ఇంజినీరింగ్ విద్యార్థులను ప్రోత్సహించేందుకు దిగ్గజ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ ఇండియా 'అమెజాన్ ఫ్యూచర్ ఇంజినీర్' (AFE) ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే ఈ స్కాలర్‌షిప్‌లు అందుకున్న అమ్మాయిలు వీచీజ కంపెనీల్లో భారీగా పొందటంతో ఇదే ఊపులో అమెజాన్ ఈ ప్రోగ్రాంను భారీగా విస్తరించింది. 2026 విద్యా సంవత్సరానికి గానూ కొత్తగా 500 స్కాలర్‌షిప్‌లను ప్రకటిస్తూ, మొత్తం లబ్ధిదారుల సంఖ్యను 2,200కు పెంచింది. ఈ పథకం ద్వారా ఎంపికైన విద్యార్థినులకు నాలుగేళ్ల ఇంజినీరింగ్ విద్య కోసం రూ. 2 లక్షల ఆర్థిక సహాయంతో పాటు కెరీర్ గైడెన్స్ కూడా అందిస్తుంది.

**4.8 మిలియన్ల మంది అమ్మాయిలకు చేరువ**

అమెజాన్ ఈ ప్రతిష్టాత్మక ప్రోగ్రామ్ కోసం 2022 నుండి ఇప్పటివరకు సుమారు రూ. 50 కోట్లు వెచ్చించింది. కేవలం ఇంజినీరింగ్ విద్యార్థులే కాకుండా, దేశవ్యాప్తంగా 50 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలల్లోని సుమారు 4.8 మిలియన్ల మంది విద్యార్థులకు కంప్యూటర్ సైన్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన కల్పించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషించింది. బీఈ/బీటెక్ లోని కంప్యూటర్ సైన్స్



అనుబంధ విభాగాలు చదువుతున్న పేద విద్యార్థినులకు రూ. 2 లక్షల ఆర్థిక సాయంతో పాటు చదువుకు అవసరమైన ల్యాప్‌టాప్‌లను కూడా అమెజాన్ సమకూరుస్తుంది. అమెజాన్ ఇంజినీర్ల ద్వారా ప్రత్యక్ష గైడెన్స్, బూట్‌క్యాంప్‌ల ద్వారా సాంకేతిక శిక్షణ, 'అమెజాన్ విమెన్ ఆఫ్ ది వరల్డ్' ద్వారా వెబినార్లలో పాల్గొనే అవకాశం ఉంటుంది. రెండో సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థినులు అమెజాన్‌లో ఎనిమిది వారాల పాటు పెయిడ్ ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం పొందుతారు. ఇది వారికి కార్పొరేట్ పనితీరుపై అవగాహన కల్పిస్తుంది.

**ప్లేస్‌మెంట్లలో సత్తా చాటిన తొలి బ్యాచ్**

2025లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న ఈ పథకం మొదటి బ్యాచ్ విద్యార్థినులు అద్భుత ఫలితాలను సాధించారు. ఏకంగా 89 శాతం మంది విద్యార్థినులు అమెజాన్‌తో పాటు పలు ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలను దక్కించుకున్నారు. ముఖ్యంగా టైర్-2, టైర్-3 నగరాలకు చెందిన వారు, తమ కుటుంబంలోనే తొలిసారిగా కాలేజీ విద్యను అభ్యసించిన వారు ఈ విజయాల్లో ముందుండటం విశేషం. ఈ విజయాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రోగ్రాం ద్వారా మరింత మంది అమ్మాయిలకు అండగా నిలిచేందుకు ఈ ఏడాది స్కాలర్‌షిప్‌లను మరో 500 వరకు పెంచింది అమెజాన్.

# మరోసారి పెరగనున్న ఏసీ ధరలు




రాబోయే నెలల్లో ఏసీ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ప్రముఖ ఎయిర్ కండీషనర్ల తయారీ సంస్థ బ్లూస్టార్ ఎండీ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) వెస్ట్రన్ రీజియన్ ఛైర్మన్ వీర్ ఎస్ అద్వానీ స్పష్టం చేశారు. రాగి, అల్యూమినియం, ఉక్కు వంటి కీలక ముడిసరుకుల ధరలు గణనీయంగా పెరగడం, అలాగే కొత్త ఇంధన సామర్థ్య నిబంధనలు అమలులోకి రావడం వల్ల తయారీ ఖర్చులు భారీగా పెరిగాయి. పరిశ్రమలో ధరలు ఇప్పటికే 14--16 శాతం వరకు పెరిగాయని, ఇది దాదాపు ఒక దశాబ్దం తర్వాత అత్యధిక పెరుగుదల అని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి కొత్త ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్రమాణాలు అమల్లోకి వచ్చాయి. వీటికి అనుగుణంగా తయారీని చేపట్టే క్రమంలో ధరల పెరుగుదలపై ప్రభావం చూపుతున్నాయి. గత కొద్ది నెలల్లో మార్కెట్లో ఉన్న ఉత్పత్తుల్లో చాలావరకు పాత ప్రమాణాలకు చెందినవే కావడంతో ధరల ప్రభావం పూర్తిగా వినియోగదారులకు బదిలీ కాలేదు. కానీ కొత్త ప్రమాణాల ప్రకారం తయారయ్యే ఉత్పత్తులు ఎక్కువ ఖర్చుతో ఉండటంతో, రానున్న రోజుల్లో ధరలు మరింత పెరగడం అనివార్యమని ఆయన స్పష్టం చేశారు.

# జ్యోతిష్యం: మేషరాశిలో బుధుడు.. సూర్యుడు సంచారం.. బుధాదిత్యయోగంతో దశ తిరిగే రాశులు ఇవే..!

మేష రాశిలో సూర్యుడు... బుధుడు కలవడం వలన బుధాదిత్య యోగం ఏర్పడింది. ఈ రెండు గ్రహాలు అక్కడ ఈ నెల 14 వరకు ఉంటాయి. బుధుడు.. సూర్యుడు కలవడం జ్యోతిష్య శాస్త్రంలో ఎంతో ప్రాధాన్యత ఉందని పండితులు చెబుతున్నారు. సూర్యుడికి కి ఉచ్ఛ క్షేత్రంమైన ఈ రాశిలో బుధాదిత్య యోగం ఏర్పడడం వల్ల ఘియం సాధిస్తారు. ప్రభుత్వ ఉద్యోగం ఎదురు చూసే వారు గుడ్ న్యూస్ వింటారు. ప్పటి నుంచో ఎదురు చూస్తున్న ప్రమోషన్ లభిస్తుంది. అధికారుల నుంచి ప్రశంసలు అందుకోవడమే కాకుండా.. విదేశీ ప్రయాణం చేసే అవకాశం ఉంది. పూర్వీకుల ఆస్తి రావడంతో కొత్తగా ఇంటి నిర్మాణం చేపట్టే అవకాశం ఉంది. పెళ్లి కోసం ఎదురు చూస్తున్న వారికి ఆశించిన సంబంధం కుదురుతుంది. చేతి వృత్తుల వారికి అధికంగా ఆర్డర్లు రావడంతో కష్టాలు తీరతాయని పండితులు చెబుతున్నారు కర్కాటక రాశి: బుధాదిత్య యోగం ఈ రాశి వారికి బాగా కలిసి వస్తుంది. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల పరంగా కూడా ఆదాయం బాగా పెరుగుతుంది. రావలసిన డబ్బు తప్పకుండా చేతికి అందుతుంది. బాకీలు, బకాయిలు వసూలవుతాయి. కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు. కొత్తగా పరిశోధనలు ప్రారంభించేందుకు ఇది అనుకూలమైన సమయం. కీలక వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి. ఉద్యోగులకి కూడా కలిసి వస్తుంది. ఇన్వెస్ట్ చేయడానికి కూడా ఇది మంచి సమయం. వ్యాపారంలో కూడా లాభాలు ఎక్కువగా వస్తాయి.నిరుద్యోగులకి కొత్త అవకాశాలు వస్తాయి. ఉద్యోగస్తులకు ప్రమోషన్లు వచ్చే అవకాశం ఉంది. ఆదాయం బాగా వృద్ధి చెందుతుంది. ఆశించిన వ్యక్తితో పెళ్లి సంబంధం కుదురుతుంది. నిరుద్యోగులు శుభవార్తలు వింటారు. సింహ రాశి: బుధాదిత్యయోగం వలన ఈ రాశి వారికి ఆర్థిక, వ్యక్తిగత సమస్యలు పరిష్కారం అయి, మనశ్శాంతి ఏర్పడుతుంది.యి. వృత్తి, వ్యాపారాలు బాగా బిజీగా సాగిపోతాయి. శుభవార్తలు ఎక్కువగా వింటారు.సమాజంలో కీర్తి.. గౌరవం..






ప్రతిష్ఠ పెరుగుతుంది. కొత్తగా ఆదాయ మార్గాలు ఏర్పడంతో .. ఇబ్బందులు తీరుతాయి. కొన్ని కొత్త వనరులు ఏర్పడుతాయి. కొత్త ఆలోచనలతో తీసుకున్న నిర్ణయాలు.. కొత్త ప్రణాళికలు కలసి వస్తాయి. ఉద్యోగస్తులకు అధికారుల మద్దతు పుష్కలంగా ఉంటుంది. ప్రమోషన్ రావడం.. వేతనం పెరగడం ... కొన్ని కొత్త బాధ్యతలు తీసుకోవలసి వస్తుంది. వ్యాపారస్తులకు అన్ని విధాల కలసి వస్తుంది. అనుకోకుండా లాభాలు వస్తాయని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు. ధనుస్సు రాశి : మేషరాశి పంచమ స్థానంలో బుధుడు..

సూర్యుడు కలవడం వలన ఈ రాశివారికి డిమాండ్ పెరుగుతుంది. నిరుద్యో గులు ఆశించిన దాని కంటే మంచి ఉద్యోగం సంపాదించుకునే వీలుంది. తండ్రికి కలిసి వస్తుంది.ఉద్యోగంలో ఉన్నత పదవులు లభిస్తాయి. రాజకీయాలు, ప్రభుత్వం, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో ఉన్నవారికి వైభవం పెరుగుతుంది. బుధాదిత్య యోగం వలన ప్రభావంతో ప్రతి పనిలోనూ మీ వెంటే విజయం ఉంటుంది. విదేశాలకు వెళ్లే వారికి అనుకూలంగా ఉండటమే కాకుండా.. లాభదాయకంగా ఉంటుంది. ఉద్యోగస్తుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఎంతో కాలంగా నిలిచిపోయిన పనులు పూర్తవుతాయి. వ్యాపారస్తులకు ఒక్కసారిగా... అనుకోకుండా లాభాలు వస్తాయి. ఇంట్లో శుభకార్యాలు జరిగే అవకాశం ఉంది. తోబుట్టువుల మధ్య విబేధాలు తొలగి ఆస్తి సమస్యలు పరిష్కారమవుతాయి. . మీ పాత బంధువులను కలిసే అవకాశంతోపాటు.. . కొత్త వాహనాలు కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నాయని పండితులు చెబుతున్నారు.

మకర రాశి : చతుర్థ స్థానంలో బుధాదిత్య యోగం ఏర్పడటం వలన ఈ రాశి వారికి ఆస్తి సంబంధమైన సమస్యలు పరిష్కారం అవుతాయి. సామాజికంగా కూడా మంచి గుర్తింపు రావడం జరుగుతుంది. జీవిత భాగస్వామికి ఆస్తి కలిసి వచ్చే అవకాశం ఉంది. జీవితంలో అనేక మార్పులు వచ్చే అవకాశం ఉంది. ఆర్థికంగా బలపడటంతో... గతంలో ఉన్న బాకీల నుంచి విముక్తి పొందుతారు. ఉద్యోగస్తులకు కొత్త బాధ్యతలతో పాటు ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. వృత్తి పరంగా పురోగతి ఉంటుంది. వ్యాపారస్తులు లాభాల బాటలో పయనిస్తారు. కొత్తగా పెట్టుబడులు పెడితే మూడు రెట్లు లాభాలు వస్తాయని పండితులు సూచిస్తున్నారు. కొత్తగా భూమి లేదా ఇల్లు కొనుగోలు చేసే అవకాశం ఉంది. కుటుంబసభ్యులతో కలిసి పెండింగ్ పనులు పూర్తి చేస్తారు. విహార యాత్రలు చేయడంతో కుటుంబంలో సంతోషకరమైన వాతావరణం ఉంటుంది.

## క్యాష్ ఈజ్ కింగ్




దేశంలో నగదు వినియోగం మళ్లీ పుంజుకుంటోంది. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో తొలి 15 రోజుల్లో చలామణిలో ఉన్న కరెన్సీ రూ. 610 బిలియన్ మేర పెరిగి మొత్తం విలువ రూ. 42.3 లక్షల కోట్లకు చేరుకుంది. గతేడాదితో పోలిస్తే ఇది 11.8 శాతం పెరిగింది. అంతేకాకుండా 2017 తర్వాత ఇదే అత్యధికం. దేశీయంగా ఆర్థిక కార్యకలాపాలు తిరిగి బలపడుతున్న సంకేతాలకు ఈ గణాంకాలు రుజువుని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ పెరుగుదల వెనుక ముఖ్య కారణం గ్రామీణ డిమాండ్ బలపడటం. తక్కువ వడ్డీ రేట్లు, పెరిగిన ఖర్చు సామర్థ్యం గ్రామీణ ప్రాంతాల్లో నగదు వినియోగాన్ని పెంచాయి. అదనంగా, కొన్ని నిత్యావసర వస్తువులపై జీఎస్‌టీ తగ్గింపు కూడా వినియోగానికి మద్దతిచ్చాయని గ్రూప్ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ సౌమ్య కాంతి ఘోష్ అన్నారు. అయితే, నగదు వినియోగం పెరగడం వల్ల బ్యాంకింగ్ వ్యవస్థలో ద్రవ్య లభ్యతపై ఒత్తిడి ఏర్పడవచ్చు. ప్రస్తుతం బ్యాంకింగ్ వ్యవస్థలో మిగులు ద్రవ్యం ఉంది. కరెన్సీ చలామణి ఇదే స్థాయిలో కొనసాగితే, ఆర్‌బీఐ ద్రవ్య నిర్వహణకు సవాలు ఎదురవుతుందని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు.

## ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి ఎగుమతులు



అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితి, భౌగోళిక రాజకీయ పరిణామాల ఒత్తిడి ఉన్నప్పటికీ భారతీయ ఎగుమతులు స్థిరమైన వృద్ధిని నమోదు చేశాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొత్తం వస్తు, సేవల ఎగుమతులు 4.6 శాతం పెరిగి 863.11 బిలియన్ డాలర్ల(రూ. 81.47 లక్షల కోట్ల)తో ఆల్‌టైమ్ రికార్డు గరిష్టానికి చేరాయి. ఇది గతేడాది నమోదైన 825.26 బిలియన్ డాలర్లతో పోలిస్తే గణనీయమైన పెరుగుదల అని వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కేవలం వస్తువుల ఎగుమతుల్లో మాత్రమే వృద్ధి మోస్తరుగా ఉంది. 2025-26లో 0.93 శాతం స్వల్ప వృద్ధితో 441.78 బిలియన్ డాలర్ల(రూ. 41.72 లక్షల కోట్ల)కు చేరాయి. ప్రపంచ వాణిజ్యంలో సవాళ్లు ఉన్నప్పటికీ, ఈ ఎగుమతులు స్థిరంగా కొనసాగడం సానుకూల పరిణామమని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఇక, సేవల ఎగుమతులు 8.71 శాతం పెరిగి 421.32 బిలియన్ డాలర్ల(రూ. 39.80 లక్షల కోట్ల)తో రికార్డు స్థాయికి చేరాయి. ముఖ్యంగా ఐటీ సేవలు, బిజినెస్ సొల్యూషన్స్, ప్రొఫెషనల్ సేవలకు గ్లోబల్ డిమాండ్ పెరగడం దీనికి కారణం. ఇది భారత సేవా రంగం ప్రపంచ మార్కెట్లో మరింత బలపడుతున్న సంకేతాలు ఇస్తోందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు




రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ఈ రోజు(మే 06) పెట్రోల్, డీజిల్ ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. తెలంగాణలోని హైదరాబాద్‌లో ఈరోజు(బుధవారం) పెట్రోల్ ధర లీటరుకు రూ.107.50, డీజిల్ ధర రూ. 95.70గా ఉంది. హైదరాబాద్‌లో నిన్నటితో పోలిస్తే డీజిల్ ధరలో కూడా ఎలాంటి మార్పు నమోదు కాలేదు. ఇక, వరంగల్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.107.08 కాగా లీటర్ డీజిల్ ధర రూ.95.34గా ఉంది. అలాగే.. ఏపీలోని ప్రధాన నగరాలైన విశాఖపట్నంలో లీటర్ పెట్రోల్ ధర రూ.108.35, లీటర్ డీజిల్ ధర రూ. 96.22గా ఉంది. విజయవాడలో లీటర్ పెట్రోల్ ధర రూ.109.64, లీటర్ డీజిల్ ధర రూ. 97.47గా ఉంది. దాదాపు రెండు తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ డీజిల్ ధరలు ఇవే ఉన్నాయి.

పెన్ సత్తా

# ఎడిటోరియల్

## ఇండియా కూటమికి స్టాలిన్ దూరం ?

తమిళనాడులో అత్యంత ప్రభావవంతమైన పార్టీగా డీఎంకే ఉంది. దాని చరిత్ర ఆరున్నార దశాబ్దాలు, అధికార పార్టీగా ఆరు దశాబ్దాల పాటు ఉంది. ఎంతో మంది దిగ్గజ నేతలు కలిగిన డీఎంకే కాంగ్రెస్ తో కలసి దశాబ్దాలు ప్రయాణించింది. ఆ మధ్యలో రాజీవ్ గాంధీ హత్య తరువాత డీఎంకే మీద అనుమానం నీలి నీడలు పడడంతో కాంగ్రెస్ పెద్దలు దూరం పెట్టారు. అయితే గత పాతికేళ్ళుగా తిరిగి కాంగ్రెస్ డీఎంకే రాజకీయ ప్రయాణం ఎంతో సామరస్యంగా చేస్తూ వస్తున్నాయి. కానీ తాజాగా తమిళనాడులో చోటు చేసుకుంటున్న పరిణామాలను చూస్తే కనుక డీఎంకే కాంగ్రెస్ కి దూరం అవుతుందా అన్న చర్చ మొదలైంది.

**ఈ రోజుకీ బలంగా :**

తాజా ఎన్నికల్లో డీఎంకే ఓటమి పాలు అయినా 74 మంది ఆ కూటమికి ఉన్నారు. అందులో డీఎంకే సొంత వాటా 60 మంది ఎమ్మెల్యేలు. అయితే ఈ కూటమి నుంచి కాంగ్రెస్ సహా ఇతర చిన్న పార్టీలు కలసి విజయ్ టీవీకే వైపు మళ్ళిపోవడాన్ని డీఎంకే పెద్దలు జీర్ణించుకోలేకపోతున్నారు. పైగా తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ కి డీఎంకే ఏకంగా 28 సీట్ల దాకా ఇచ్చింది. ఆ సీట్లలోనే ఎక్కువగా టీవీకే గెలిచింది అని డీఎంకే నేతలు అంటున్నారు. తాము మద్దతు ఇచ్చినా కూడా ఓటమి పాలు అయిన కాంగ్రెస్ ఇపుడు టీవీకేకి మద్దతు ఇవ్వడం కచ్చితంగా వెన్నుపోటు రాజకీయమే అని డీఎంకే నేతలు భావిస్తున్నారు.

**అసహనంతోనే :**

డీఎంకే అధినాయకత్వం అయితే తాజా పరిణామాల పట్ల పూర్తి అసహనంగా ఉందని అంటున్నారు. తమకు ఎదురు నిలిచి పోటీ చేసి తమ వ్యతిరేక రాజకీయం నడిపిన టీవీకేకి ఎలా కాంగ్రెస్ మద్దతు ఇస్తుందని డీఎంకే నేతలు ప్రశ్నిస్తున్నారు. ఓడినా గెలిచినా తామంతా ఒక కూటమి అని వారు గుర్తు చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ సీనియర్ నేత మాణిక్కం ఠాగూరు ఓపెన్ స్టేట్మెంట్ ఇచ్చారు. ఓడిన పార్టీతో కలసి ఉండాలా అని ఆయన ప్రశ్నించారు. రెండు పదులకు మించి డీఎంకే మంత్రులు ఓటమి పాలు అయ్యారని గుర్తు చేశారు. దీంతో డీఎంకే కాంగ్రెస్ ల మధ్య గ్యాప్ బాగా పెరిగిపోతోంది అని అంటున్నారు.

**సొంతంగానే అంటూ :**

ఇపుడున్న రాజకీయ నేపథ్యంలో డీఎంకే ఒంటరిగానే ఉండాలని కీలక నిర్ణయం తీసుకుంటుందా అన్న చర్చ సాగుతోంది. ఇండియా కూటమిలోకి విజయ్ టీవీకే వస్తే స్థానికంగా ఆ పార్టీతో కుస్తీ చేస్తూ జాతీయ స్థాయిలో దోస్తీ చేయడం అంటే తమకు ఇరకాటంగానే ఉంటుందని డీఎంకే భావిస్తోంది. పైగా తాము 2031 లో మరోసారి తమిళనాడులో అధికారంలోకి రావాలని అనుకుంటే గట్టిగా పోరాడాల్సింది టీవీకే ప్రభుత్వం మీదనే కదా అని అంటున్నారు. అందులో కాంగ్రెస్ చేరి మంత్రి పదవులు అందుకుంటే ఆ పార్టీ మీద కూడా సహజంగా పోరు ఉంటుంది కాబట్టి కాంగ్రెస్ తో కలసి జాతీయ స్థాయిలో ప్రయాణించేది ఉంటుందా లేదా అన్నది డీఎంకే సీరియస్ గానే డిస్కస్ చేస్తుందని అంటున్నారు. మొత్తానికి టీవీకే విజయ్ వచ్చి డీఎంకే కాంగ్రెస్ ల మధ్య పుల్ల పెట్టేశారు అని అంటున్నారు చూడాలి మరి స్టాలిన్ ఏ నిర్ణయం తీసుకుంటారో.

# ఏఐతో వైద్య రంగంలో అద్భుతాలు.. వేగంగా వ్యాధి నిర్ధారణ, చికిత్సలు

క్లిష్టమైన డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు
మానవ పరమైన తప్పిదాలకు చెక్
వైద్యుల పని సులభతరం
దీంతో రోగులకు మెరుగైన వైద్య సూచనలు
రోగి ఇంటి నుంచే చికిత్సలకు వెసులుబాటు
వేగంగా నూతన ఔషధాల పరిశోధన







మనిషి తన మేథస్సుతో (ఇంటెలిజెన్స్) నాటి నుంచి నేటి వరకు ఎంతో పురోగతి సాధించగా, ఇప్పుడు కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) ప్రపంచాన్ని మరింత ఆధునికత వైపు తీసుకెళ్లనుంది. ఎన్నో రంగాల్లో కృత్రిమ మేథ అనివార్యం కాగా, ముఖ్యంగా వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాన్ని ఇది కొత్త పుంతలు తొక్కించనుంది. రోగుల సంక్షేమం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ఇలా మొత్తంగా ఆరోగ్య నిర్వహణను వేగవంతం, సమర్థవంతంగా మార్చడమే కాదు, సులభతరం చేయనుంది. ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవల్లో ఏఐ ఏ విధమైన మార్పులు తీసుకురానుందనే విషయాన్ని గమనించినట్టయితే..

**వ్యాధి నిర్ధారణ పరీక్షలు/కచ్చితమైన చికిత్సలు**

ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక రోజులో కొన్ని నమూనాలనే పరీక్షించగలడు. కానీ, ఏఐ ఆధారిత మెషిన్లు తక్కువ సమయంలోనే వేలాది పరీక్షలు నిర్వహించగలవు. దీనివల్ల ఫలితాల్లోనూ కచ్చితత్వం పెరుగుతుంది. ఇదంతా ప్రోగ్రామింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. ఒక వైద్యుడు ఒక రోగి కోసం మహా అయితే కొన్ని నిమిషాలే కేటాయించగలడు. రోజువారీగా ఉండే రోగుల రద్దీపైనే ఎంత సమయం వెచ్చించడం అన్నది ఆధారపడి ఉంటుంది.

క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు ఎన్నో పరీక్షలు రాస్తుంటారు. అవి చేయించుకుని రిపోర్టులు తీసుకెళ్లి ఇస్తే వాటిని వివరంగా చూసే తీరిక వారికి ఉండదు. వేగంగా పేజీలు తిప్పేసి మందులు రాసి పంపిస్తుంటారు. దీనివల్ల అన్ని సందర్భాల్లోనూ సమస్యలు వెంటనే నయం అవుతాయన్న గ్యారంటీ ఉండదు. కానీ ఏఐ దీన్ని మరింత సమర్థవంతంగా మార్చగలదు. ఒక రోగికి సంబంధించి ఇమేజ్ లు, రికార్డులు అన్నింటినీ ఏఐ పరిశీలించి ఒక చక్కని నివేదిక ఇవ్వగలదు. ఎక్స్ రే, ఎంఆర్ఐ, స్కాన్, సీటీ స్కాన్ ఇమేజ్ లను మనుషులతో పోలిస్తే ఏఐ మరింత కచ్చితంగా విశ్లేషించగలదు. దీనివల్ల మానవ తప్పిదాలను నివారించొచ్చు. ఇమేజ్ ల ఆధారంగా రోగికి ఉన్న సమస్యపై ఏఐ ఇచ్చిన నివేదికను రేడియాలజిస్టులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సులభంగా అర్థం చేసుకోగలరు. అవసరమైతే వారు కూడా మరోసారి వేగంగా ఇమేజ్ ను పరిశీలించగలరు. సమయం ఆదాకు తోడు కచ్చితత్వం ఇందులో సాధ్యపడుతుంది.

ఇప్పుడు చాట్ జీపీటీ ఏం చేస్తుందో చూస్తున్నారుగా.. ఏది అడిగినా దాదాపు చక్కని సమాచారాన్ని వేగంగా మన ముందు ఉంచుతోంది. ఆ

**నిర్వహణ సులభతరం**

వైద్యుల అపాయింట్ మెంట్, పేషెంట్ రికార్డుల నిర్వహణ, బీమా క్లెయిమ్ ల వ్యవహారాలు చూడడాన్ని ఏఐ చేయగలదు. దీనివల్ల విలువైన మానవ వనరులను ఆదా చేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు కూడా తగ్గుతుంది.

**వైద్య విద్య కొత్త పుంతలు**

వైద్య విద్యలో ప్రాక్టికల్స్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఏఐ దీన్ని నవీకరించగలదు. మెడికల్ కోర్సులు చేసే అభ్యర్థులకు నేర్చుకోవడాన్ని సులభతరం చేస్తుంది. వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ ఇందుకు సాయపడతాయి.

ఇవి కాకుండా వైద్య రంగంలో సరఫరా వ్యవస్థ ఎంతో కీలకమైనది. కరోనా వచ్చినప్పుడు సప్లయ్ చైన్ లో సమస్యలను చూశాం. కానీ, ఏఐ టెక్నాలజీ విరివిగా అందుబాటులోకి వస్తే సప్లయ్ చైన్ మరింత బలపడుతుంది. ఔషధాలు, ఉపకరణాలు తదితర ఇన్వెంటరీ నిర్వహణ, అసలు డిమాండ్ ఎంత మేర ఉంది, దానికి తగ్గట్టు వేగంగా సరఫరా ఎలా చేయాలి? అనేది ఏఐతో సులభతరం అవుతుంది. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుంది. వైద్య రంగంలో వస్తున్న మార్పులు, కొత్త వ్యాధులు ప్రబలడం తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ, విశ్లేషిస్తూ ముందస్తు నివారణ చర్యలను సైతం ఏఐ సూచించగలదు.

సమాచారం అంతా కూడా నెట్ పేజీల నుంచే తెస్తోంది. అలాగే, వ్యాధి నిర్ధారణలోనూ ఒక రోగికి సంబంధించిన రికార్డులను ఏఐ టెక్నాలజీ అద్భుతంగా విశ్లేషించి, వేగంగా నివేదిక ఇవ్వగలదు. ఈ నివేదిక ఆధారంగా రోగికి ఎలాంటి చికిత్స అవసరమో డాక్టర్ సులభంగా నిర్ణయించి సూచించగలరు. అప్పుడు డాక్టర్లు, రోగుల సమయం కూడా ఆదా అవుతుంది. వైద్యులపై పని భారం తగ్గుతుంది. దాంతో వారు రోగుల సంరక్షణపై మరింత సమయం వెచ్చించగలరు. మెరుగైన వైద్యానికి వీలు పడుతుంది.

రోగికి సరైన ఔషధాలు సూచించడం చికిత్సలో అత్యంత కీలకమైన అంశం అవుతుంది. ఏఐ దీన్ని మరింత మెరుగుపరుస్తుంది. రోగి జన్యువులు, జీవనశైలి విధానం, వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారం వీటన్నింటినీ ఏఐ విశ్లేషిస్తుంది. దీంతో విడిగా ఒక్కో రోగికి అనుకూలమైన, సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యపడుతుంది. రోగి డేటా ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కూడా ఏఐ టెక్నాలజీ ముందే గుర్తించగలదు. దీంతో వాటి నివారణపై దృష్టి పెట్టడం వీలవుతుంది.

**ఔషధ పరిశోధన వేగవంతం**

ఒక కొత్త ఔషధాన్ని పరిశోధించి మార్కెట్లోకి తీసుకురావాలంటే కనీసం పదేళ్లు పడుతుంది. ఏఐ దీన్ని మరింత వేగవంతం చేయగలదు. క్లిష్టమైన బయోలాజికల్ డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు. అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కనుక మనిషికి ఉండే పరిమితులు ఉండవు. తప్పులను దాదాపు నివారించొచ్చు. ప్రభావవంతమైన ఔషధాలను గుర్తించగలదు. వాటి సామర్థ్యాన్ని తేల్చగలదు. దీనివల్ల తక్కువ సమయంలోనే సమర్థవంతమైన నూతన ఔషధాలను తీసుకురావడం వీలు పడుతుంది. దీనివల్ల ఎంతో ఖర్చు ఆదా అవుతుంది. ముఖ్యంగా క్లినికల్ ట్రయల్స్ లో డేటా పరంగా ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. ఔషధ పరీక్షల్లో డేటాకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అంతేకాదు ఒక ఔషధానికి సంబంధించి వేలు, లక్షలాది పేజీల డేటా ఉంటుంది. దీన్ని కచ్చితత్వంతో విశ్లేషించడం మనుషుల కంటే ఈ టెక్నాలజీయే సమర్థవంతంగా, వేగంగా చేయగలదు.

**టెలీ హెల్త్**

ఏఐ వల్ల మరో సౌలభ్యం ప్రతిదానికీ రోగి వైద్యుడి వరకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. రోగి తాను ఉన్న చోట నుంచే ఈ టెక్నాలజీ సాయంతో వైద్యుడి సలహా, సూచనలు పొందొచ్చు. టెలీ హెల్త్ రూపంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ సేవలను ఏఐ మరింత మెరుగుపరుస్తుంది. వేగవంతం చేస్తుంది. రోగి ఎక్కడున్నా, అతడికి సంబంధించిన తాజా సమాచారం ఏఐ ఆధారిత హెల్త్ గ్యాడ్జెట్ల (పరికరాలు) సాయంతో వైద్యుడికి చేరవేయగలదు. బ్లడ్ షుగర్, బీపీ, ఆక్సిజన్, హృదయ స్పందనలు తదితర ప్యారా మీటర్లు ఎలా ఉన్నదీ వైద్యులకు ఏఐ ఎప్పటికప్పుడు తాజా సమాచారం ఇస్తుంది. దాంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుడు సూచిస్తాడు. ముఖ్యంగా వైద్య సేవలు అంతగా అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు ఇది ఎక్కువ ఉపయోగకరం. మెరుగైన వైద్య సేవలను వేగంగా అందించడంలో సాయపడుతుంది. కొన్ని సర్జరీల తర్వాత రోగులు కోలుకోవడాన్ని ఏఐ టెక్నాలజీతో పర్యవేక్షించొచ్చు. గాయపడిన వారు, వైకల్యంతో బాధపడే వారు చికిత్సతో పొందుతున్న ఫలితాలను వైద్యులు రిమోట్ గా విశ్లేషించడం సాధ్యపడుతుంది.

# టాప్ లేపిన రైజర్స్

**ఐపీఎల్-19లో ఏడో విజయంతో అగ్రస్థానానికి**

**పంజాబ్‌కు హ్యాట్రిక్ ఓటమి**

సన్‌రైజర్స్ హైదరాబాద్ దుమ్మురేపింది. సొంతగడ్డపై అదిరే బ్యాటింగ్.. సూపర్ బౌలింగ్.. చక్కటి ఫీల్డింగ్‌తో పంజాబ్ కింగ్స్‌పై పంజా విసిరింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. సొంతగడ్డపై నాలుగో విజయం, మొత్తంగా సీజన్‌లో ఏడో గెలుపుతో 14 పాయింట్లు సాధించిన ఆ జట్టు పేఆఫ్స్ బెర్తుకు చేరువైంది. మొదటి ఏడు మ్యాచ్‌ల్లో అజేయంగా నిలిచిన పంజాబ్‌కు వరుసగా ఇది మూడో ఓటమి. ఈ మ్యాచ్ మొత్తంలో కూపర్ కనోలీ సెంచరీ ఒక్కటే పంజాబ్‌కు సానుకూలాంశం.

సొంతగడ్డపై సన్‌రైజర్స్ అదరగొట్టింది. గత మ్యాచ్ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకున్న కమిన్స్ సేన ఆల్‌రౌండ్ ఆటతో సత్తాచాటింది. బుధవారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 33 పరుగుల తేడాతో పంజాబ్‌ను ఓడించింది. ఇషాన్ కిషన్ (55; 32 బంతుల్లో 2x4, 4x6), హెన్రిచ్ క్లాసెన్ (69; 43 బంతుల్లో 3x4, 4x6) అర్ధసెంచరీలకు.. అభిషేక్ శర్మ (35; 13 బంతుల్లో 2x4, 4x6), ట్రావిస్ హెడ్ (38; 19 బంతుల్లో 3x4, 3x6), నితీశ్‌కుమార్‌రెడ్డి (29 నాటౌట్; 13 బంతుల్లో 2x4, 2x6) మెరుపులు తోడవడంతో మొదట సన్‌రైజర్స్ 4 వికెట్లకు 235 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం ఆతిథ్య జట్టు బౌలింగ్, ఫీల్డింగ్ ముందు పంజాబ్ తేలిపోయింది. 7 వికెట్లకు 202 పరుగులు చేయగలిగింది. ఒంటరి పోరాటం చేసిన కూపర్ కనోలీ (107 నాటౌట్; 59 బంతుల్లో 7x4, 8x6) శతకంతో అజేయంగా నిలిచాడు.

**ఆరంభంలోనే తేలిపోయింది:**

దిల్లీ క్యాపిటల్స్‌పై 265 పరుగుల లక్ష్యాన్ని 18.5 ఓవర్లలోనే ఛేదించి ఐపీఎల్‌లో చరిత్ర సృష్టించిన పంజాబ్.. స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తే 236 పరుగుల భారీ లక్ష్యం కష్టమేమీ కాదు. అయితే గత రెండు మ్యాచ్‌ల్లో ఓటమితో ఆత్మవిశ్వాసం సన్నగిల్లిన పంజాబ్.. స్థాయికి తగ్గట్లు ఆడలేకపోయింది. పదునైన బౌలింగ్.. మెరుగైన ఫీల్డింగ్‌తో సన్‌రైజర్స్ తమ ప్రణాళికల్ని పక్కాగా అమలు చేసింది. పంజాబ్ ఫీల్డర్ల మాదిరిగా సన్‌రైజర్స్ మైదానంలో తప్పులు చేయకపోవడంతో ఆ జట్టుకు మొదటి ఓవర్లోనే కష్టాలు మొదలయ్యాయి. తొలి ఓవర్ చివరి బంతికి ప్రియాంశ్ ఆర్య (1).. రెండో ఓవర్ మొదటి డెలివరీకి ప్రభ్‌సిమ్రన్‌సింగ్ (3) పెవిలియన్ బాటపట్టడంతో పంజాబ్ కోలుకోలేకపోయింది. భారీ లక్ష్య ఛేదనలో ఓపెనర్లిద్దరూ మొదటి ఏడు బంతుల్లోనే ఔటవడం పంజాబ్‌ను




ఆత్మరక్షణలోకి నెట్టేసింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (5) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవకపోవడంతో పంజాబ్స్ ఓటమి ఖాయమైపోయింది. కమిన్స్ (2/34), నితీశ్ (1/11), ఇషాన్ మలింగ (1/36) మొదటి నాలుగు ఓవర్లలో 3 వికెట్లు పడగొట్టడంతో మ్యాచ్ సన్‌రైజర్స్ వైపు మొగ్గింది. మార్కస్ స్టొయినిస్ (28; 14 బంతుల్లో 3x4, 2x6) బ్యాట్ ఝుళిపించినా.. అదీ కొద్దిసేపే. అతడిని స్పిన్నర్ శివాంగ్‌కుమార్ (2/45) బోల్తా కొట్టించాడు. అయితే ఓవైపు వికెట్లు పడుతున్నా.. మరో ఎండ్‌లో కనోలీ చెలరేగాడు. సూర్యాంశ్ షెడ్గే (25; 17 బంతుల్లో 1x4, 2x6) అతడికి కాసేపు సహకరించాడు. కానీ షెడ్గే ఔటయ్యాక పంజాబ్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. కానీ కనోలీ చివరి వరకు ధాటిని కొనసాగించి సెంచరీ పూర్తి చేశాడు. ఓటమి అంతరాన్ని తగ్గించాడు.

**సన్‌రైజర్స్ పరుగుల పంట**

మొదట టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్.. ఉప్పల్‌లో తమకు అచ్చొచ్చిన పిచ్‌పై పరుగుల పంట పండించుకుంది. ఫ్లాట్ పిచ్.. పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో బ్యాటర్లు రెచ్చిపోయారు. పంజాబ్ ఫీల్డర్ల వైఫల్యాలు కూడా తోడవడంతో మరింతగా చెలరేగారు. అర్ష్‌దీప్ ఇన్నింగ్స్ తొలి ఓవర్ రెండో బంతికే సిక్సర్‌తో ఖాతా తెరిచిన అభిషేక్ (35; 13 బంతుల్లో 2x4, 4x6).. యాన్సెన్ బౌలింగ్‌లో విధ్వంసం సృష్టించాడు. రెండు సిక్సర్లు, రెండు ఫోర్లతో 21 పరుగులు పిండుకున్నాడు. అభిషేక్ నుంచి స్ఫూర్తి పొందిన ట్రావిస్ హెడ్ (38; 19 బంతుల్లో 3x4, 3x6) కూడా బ్యాట్‌కు పని చెప్పాడు. అర్ష్‌దీప్ ఓవర్లో రెండు సిక్సర్లు, ఒక బౌండరీతో 16 పరుగులు సాధించాడు. ఫెర్గూసన్ (1/41) బౌలింగ్‌లో భారీషాట్‌కు ప్రయత్నించిన అభిషేక్.. శ్రేయస్ అయ్యర్ చేతికి చిక్కినా, సన్‌రైజర్స్ జోరు ఆగలేదు.

# హార్దిక్ ఆడతాడా? లేదా?



ముంబయి: ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య.. తర్వాతి మ్యాచ్ ఆడడంపై సందిగ్ధత నెలకొంది. ఆదివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్ కోసం రాయ్‌పుర్ బయలుదేరిన ముంబయి జట్టుతో పాటు హార్దిక్ ప్రయాణించకపోవడం చర్చనీయాంశమైంది. సోమవారం లఖ్‌నవూ సూపర్‌జెయింట్స్‌తో మ్యాచ్‌లో హార్దిక్ వెన్నునొప్పి కారణంగా దూరమైనట్లు సూర్యకుమార్ తెలిపాడు. కానీ మ్యాచ్ అనంతరం ఆ జట్టు ఓపెనర్ రికెల్టన్ మాట్లాడుతూ హార్దిక్ గాయం తీవ్రత గురించి పూర్తిగా తెలియదని వ్యాఖ్యానించడం పలు అనుమానాలకు దారి తీసింది. దీంతో కెప్టెన్ తర్వాతి మ్యాచ్‌ల్లో ఆడతాడా లేదా అనే దానిపై గందరగోళం నెలకొంది. అయితే రవాణా ఇబ్బందుల వల్ల హార్దిక్ రాయ్‌పుర్ వెళ్లలేదని, ఆర్సీబీతో మ్యాచ్‌కు ఇంకా సమయం ఉండడంతో అతడు త్వరలోనే జట్టుతో కలుస్తాడని కొందరంటున్నారు. మరి హార్దిక్ తర్వాతి మ్యాచ్ ఆడతాడా లేదా అన్నది చూడాలి.

**సూర్య కూడా**

మరోవైపు తర్వాతి మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ ఆడడం అనుమానంగా ఉంది. హార్దిక్ మాత్రమే కాక.. అతడు కూడా ముంబయి జట్టుతో పాటు రాయ్‌పుర్‌కు వెళ్లలేదు. హార్దిక్ అందుబాటులో లేని సమయంలో తాత్కాలిక సారథిగా వ్యవహరించిన సూర్య.. వ్యక్తిగత కారణాలతో ఆర్సీబీతో మ్యాచ్‌కు దూరం కానున్నట్లు తెలుస్తోంది.



క్లాసిక్ ఆఫ్-వైట్ చీర లుక్‌లో ప్రగ్యా నాగ్రా స్టన్స్

# రాజమౌళి లేని ప్రభాస్.. బాక్సాఫీస్ దగ్గర ఆ 'కన్సిస్టెన్సీ' ఏది?



ఒక స్టార్ హీరో మార్కెట్ ఎప్పుడూ ఒకేలా ఉండదు. ఒక పెద్ద హిట్ పడితే రికార్డులు మారుతాయి, అదే వరుసగా రెండు ఫ్లాపులు పడితే ట్రేడ్ లెక్కలు తారుమారవుతాయి. ప్రభాస్ విషయంలో ఇప్పుడు సరిగ్గా ఇదే జరుగుతోంది. 'బాహుబలి' తర్వాత ఆయన స్థాయి గ్లోబల్ రేంజ్‌కు వెళ్లినా, ఆ మార్కెట్ లెవెల్ ని స్థిరంగా కొనసాగించడంలో మాత్రం ఒడిదుడుకులు తప్పలేదు. ప్రస్తుతం లైనప్‌లో ఉన్న సినిమాలు ప్రభాస్ కెరీర్‌ను మళ్ళీ టాప్‌లో నిలబెడతాయా? లేక మార్కెట్ రీసెట్ అయ్యేలా చేస్తాయా? అనే చర్చ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. బాహుబలి 2 తర్వాత ప్రభాస్ చేసిన ప్రయోగాలు కొన్ని గట్టిగానే దెబ్బ కొట్టాయి. 'సాహో' హిందీలో నిలబడగా ఆడినా సౌత్ ఆడియెన్స్ కి ఎక్కలేదు. ఇక రాధేశ్యామ్, ఆదిపురుష్ ఆశించిన రీతిలో ఆడలేదు. అయితే ప్రశాంత్ నీల్ 'సలార్', నాగ్ అశ్విన్ కల్కి 2898-చాణ మళ్ళీ ప్రభాస్ బాక్సాఫీస్ స్టామినా ఏంటో ప్రూవ్ చేశాయి. ముఖ్యంగా కల్కి రూ. 1100 కోట్లు వసూలు చేసి ప్రభాస్ పాన్ ఇండియా క్రౌడ్ పుల్లర్ అని చాటిచెప్పింది. కానీ ఈ ఏడాది జనవరిలో వచ్చిన 'ది రాజా సాబ్' భారీ అంచనాల మధ్య విడుదలై డిజాస్టర్ గా నిలవడం ఫ్యాన్స్‌ను కొంత నిరాశకు గురిచేసింది.

**అసలు పరీక్ష ఇక్కడే**

ప్రభాస్‌కు రాజమౌళి తప్ప మరో దర్శకుడు 2000 కోట్లు రాబట్టే విజయాన్ని ఇవ్వగలరా? అనే సందేహం ఇప్పుడిప్పుడే మొదలైంది. ప్రశాంత్ నీల్, నాగ్ అశ్విన్ ఆ మార్కును టచ్ చేసినా, నిలకడ అనేది ముఖ్యం. ప్రస్తుతం ప్రభాస్ నమ్ముకున్న రెండు ప్రాజెక్టులే ఆయన భవిష్యత్తును డిసైడ్ చేయనున్నాయని అనిపిస్తుంది. ఒకటి హను రాఘవపూడి 'ఫౌజీ'.. ఇది ఒక ఎమోషనల్ పీరియడ్ డ్రామా. రెండోది సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్'. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ దగ్గర మ్యాజిక్ చేస్తేనే, ప్రభాస్ మళ్ళీ తన పాత ఫామ్ ను కొనసాగించగలరు.

**పోటీలో మిగతా స్టార్లు**

ప్రస్తుతం పాన్ ఇండియా రేసులో మిగతా హీరోలు కూడా స్పీడ్ పెంచారు. అల్లు అర్జున్ పుష్ప 2తో హిందీ మార్కెట్‌లో తిరుగులేని రికార్డులు క్రియేట్ చేశారు. ఎన్టీఆర్ కూడా దేవర తర్వాత ప్రశాంత్ నీల్ సినిమాతో నార్త్ లో ఫోకస్ పెంచుతున్నాడు. రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' నిరాశ పరిచినా, ఇప్పుడు బుచ్చిబాబు 'పెద్ది' చిత్రంతో గట్టిగా ప్లాన్ చేస్తున్నారు. ఈ పోటీలో ప్రభాస్ తన స్థానాన్ని మళ్ళీ టాప్ లోకి తెచ్చుకోవాలి అంటే 'స్పిరిట్', 'ఫౌజీ' ఫలితాలు చాలా కీలకం కానున్నాయి. ఇక్కడ ఏ మాత్రం తేడా వచ్చినా మిగతా హీరోలు రేసులో ముందుకు వెళ్లే ఛాన్స్ ఉంది.

**డైరెక్టర్ల విజన్**

ప్రభాస్ ఓపెనింగ్స్ కు ఎప్పుడూ ఇబ్బంది లేదు, కానీ లాంగ్ రన్ ఉండాలంటే కంటెంట్ లో దమ్ముండాలి. 'స్పిరిట్' లో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్ గా కనిపిస్తుండటంతో, సందీప్ వంగా మేకింగ్ స్టైల్ మీద భారీ హైప్ ఉంది. యానిమల్ తర్వాత సందీప్ ఇమేజ్ కూడా ఈ సినిమాకు ప్లస్ కానుంది. అటు హను రాఘవపూడి తన సున్నితమైన కథతో ఏమోషన్ ను బాగా హైలెట్ చేయగలడు. ఇక అతనే ప్రభాస్ ను కొత్తగా చూపిస్తారని ఆశిస్తున్నారు. ఈ ఇద్దరు దర్శకులు ప్రభాస్ మార్కెట్ ను మళ్ళీ నిలబెడతారా? లేక రాజమౌళి మార్క్ కోసం మళ్ళీ ఎదురుచూడాల్సి వస్తుందా? అనేది కాలమే చెప్పాలి.ప్రస్తుతానికి ప్రభాస్ మార్కెట్ హోల్డ్ లోనే ఉంది.

'రాజా సాబ్' లాంటి పరాజయం ఎదురైనా, ఆయన క్రేజ్ తగ్గలేదు. కానీ వరుసగా ఫెయిల్యూర్స్ వస్తే మాత్రం బడ్జెట్ రికవరీ విషయంలో బయ్యర్లు ఆలోచనలో పడతారు. హారర్ కామెడీ జానర్ వర్కవుట్ కాకపోయినా, మాస్ యాక్షన్ కంటెంట్ పడితే ప్రభాస్ రేంజ్ వేరేలా ఉంటుంది. రాబోయే రెండేళ్లు అనేవి ప్రభాస్ కెరీర్ కు టర్నింగ్ పాయింట్స్ అని చెప్పొచ్చు. స్టార్ హోదా అంటే కేవలం ఒక్క సినిమాతో వచ్చేది కాదు, వరుస హిట్లు ఇస్తూ మార్కెట్ ను కాపాడుకోవాలి.బాక్సాఫీస్ దగ్గర ప్రభాస్ ఇంకా నంబర్ వన్ రేసులోనే ఉన్నారు. సలార్, కల్కి చూపించిన ఇంపాక్ట్ చిన్నదేమీ కాదు. ఇప్పుడు కావాల్సింది కేవలం ఒక పక్కా క్లారిటీ ఉన్న డైరెక్టర్. ప్రశాంత్ నీల్, నాగ్ అశ్విన్ లాగా సందీప్ రెడ్డి వంగా కూడా ఆ లిస్ట్ లో చేరితే ప్రభాస్ మళ్ళీ బాహుబలి రికార్డులను బ్రేక్ చేయడం పక్కా.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com